ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
# సుఘ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
మంగళవారం 7 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 277 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రేవంత్ ప్రభుత్వ పనితీరుపై గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు



## తెలంగాణ ప్రగతిలో కీలకంగా
# చర్లపల్లి టెర్మినల్



త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్.. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ..




**హైదరాబాద్ జనవరి 6 (అక్షరం న్యూస్)**

సర్వ హంగులతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను సోమవారం మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చ్యువల్ గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని, రూ.413 కోట్ల వ్యయంతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఓఆర్ఆర్‌కు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉందని, తెలంగాణ ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతోందని, సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారని మోదీ వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా.. చర్లపల్లి లాంటి స్టేషన్లు ఎంతో అవసరమని, 2014లో కేవలం 5 నగరాల్లోనే మెట్రో ఉందని, పదేళ్లలో 21 నగరాలకు మెట్రో విస్తరించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నామని, కోట్లాది మందిని వందేభారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో 35 శాతం విద్యుదీకరణ పూర్తయిందని, వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు తెచ్చామని, హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్

మిగతా 2లో..

## సీఎం చేతుల మీదుగా కొత్త
# ఫ్లైఓవర్ ప్రారంభం




**హైదరాబాద్ జనవరి 6 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ లో రెండో అతిపెద్ద ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. అరాంఘర్ %-% జూపార్క్ ఫ్లైఓవర్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి హాజరయ్యారు. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం(ఎస్ఆర్‌డీపీ)లో భాగంగా ఆరాంఘర్ నుంచి జూపార్క్ వరకు ఈ ఫ్లైఓవర్ నిర్మించారు. ఈ ఫ్లైఓవర్?పనులు 2021లో ప్రారంభమైనప్పటికీ పలు కారణాల వల్ల ప్రారంభానికి జాప్యం జరుగుతూ వచ్చింది.
దీని అంచనా వ్యయం రూ.636.80 కోట్లు అయినప్పటికీ పనులు పూర్తయ్యే సరికి ఖర్చు రూ.799 కోట్లకు చేరింది. ఈ ఫ్లైఓవర్ ను 24 మీటర్ల వెడల్పు, ఆరు లేన్లతో 4.08 కిలోమీటర్ల పొడవుతో నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే జూపార్క్ నుంచి ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్ట్, మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం, బెంగళూరుకు రాకపోకలు సాఫీగా సాగుతాయి. అలాగే ప్రస్తుతమున్న తాడ్?బన్, దానమ్మహట్స్, హసన్ నగర్ జంక్షన్ల లోని ట్రాఫిక్ సిగ్నళ్లు వద్ద ఎక్కడా ఆగకుండా నేరుగా వెళ్లిపోయేందుకు వీలుంటుంది.జూపార్క్‌కు వచ్చే సందర్శకులకు, పాతబస్తీ వైపు వెళ్లే వాహనాలకు ప్రయాణం ఈజీ అవడంతోపాటు, సమయం ఆదా కానుంది. తెలంగాణ ఏర్పడిన తరువాత

మిగతా 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల
# ఘాతుకం
## 9 మంది జవాన్లు మృతి..!



2లో..

# విచారణకు రండి..

ఫార్ములా ఈ కారు రేసు కేసులో కీలక పరిణామం. .
మరోసారి కేటీఆర్‌కు..నోటీసులు
కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై నేడు తీర్పు

మిగతా 2లో..






**హైదరాబాద్ జనవరి 6 (అక్షరం న్యూస్)**

ఫార్ములా-ఈ రేస్ కేసులో మరో ట్విస్ట్ నెలకొంది. ఈ కేసుకు సంబంధించి సంచలన విషయాలను తెలంగాణ సర్కార్ బయటపెట్టింది. ఇందులో క్విడ్ ప్రోకో జరిగినట్టుగా ప్రభుత్వం తేల్చింది. బీఆర్ఎస్‌కు రూ.41 కోట్లను బాండ్ల రూపంలో గ్రీన్ కో సంస్థ ముట్టచెప్పినట్టు వెల్లడించింది ప్రభుత్వం. గ్రీన్ కో కంపెనీ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి కోట్ల రూపాయల లబ్ధి చేకూరినట్లు వెల్లడించింది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో రూ.49 కోట్లను

# హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభం..

ఫిర్యాదులు స్వీకరిస్తున్న రంగనాథ్

2లో..




## రమేష్ బిధూరి వ్యాఖ్యలు యావత్ మహిళా లోకానికే
# అవమానకరం

### మంత్రి సీతక్క



ఆదిలాబాద్: కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీపై బీజేపీ నేత రమేష్ బిధూరి చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రియాంకా గాంధీ మీద చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఇవాళ(సోమవారం) ఆదిలాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించారు.

మిగతా 2లో..

## పెట్టుబడులు ఆకర్షించేలా నూతన
# ఇంధన విధానం
### డిప్యూటీ సీఎం భట్టి



2లో..

## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా
# ప్రవర్తిస్తున్నారు

రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ జనవరి 6 (అక్షరం న్యూస్)**

ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో ఇవాళ(సోమవారం) 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు.



# నేత్ర శస్త్ర చికిత్స శిబిరం స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం...





## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 6 (అక్షరంన్యూస్)**

790 కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరం స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయంజిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతమైనది. ఈ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి.పాటిల్ ముఖ్య అతిధిగా పాల్గొని, ఈ కార్యక్రమం చేపట్టిన స్వచ్ఛంద సంస్థల సేవలను సేవలను కొనియాదారు. అంధత్వ నివారణ కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఈ కార్యక్రమానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గిరిజన ప్రాంతంలో సికిల్సిల్ ఎనిమియా, తలసేమియా ఎక్కువగా ఉందని వాటి నివారణ కొరకు, చికిత్స కొరకు, సంక్షేమం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వార్డును అభివృద్ధి పరుస్తామని, పుట్టుకతో రక్త హీనత కలిగిన పిల్లలకు ఆరోగ్యశ్రీ పథకం కింద చేపడతామని, రక్తదాన శిబిరాల నిర్వహణకు ప్రణాళిక చేపడతామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ యస్. వెంకటపుల్లయ్య, మోటార్ వెహికిల్ ఇన్స్ స్పెక్టర్ భద్రాచలం, యం.రామకృష్ణ ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్, డా. సంతోష్, ఆర్.ఎం., వారు మాట్లాడుతూ అంధత్వ నిర్వణకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో భాగంగా డా.ఎస్.ఎల్.కాంతారావు ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీజితేష్ వి. పాటిల్ జిల్లా కలెక్టర్ వారి అనుమతి ద్వారానే పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఈ కార్యక్రమమును నిర్వహించినారని, వారి పూర్తి సహకారం, సూచికల ద్వారా ఈ శిబిరం విజయవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలిపినారు. అలాగే డా. రవిబాబు డిసిహెచ్ఎస్, డా. భాస్కర్ నాయక్, డిఎం %డ% హెచ్వోల సహకారంతో శిబిరం నిర్వహించినట్లు, ఈ శిబిరంలో ఇప్పటి వరకు 790 మందికి కంటి 19 బృందాలుగా ఆపరేషన్లు నిర్వహించినామని, 1100 మందికి 5 దశల వారీగా కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు డా.ఎస్.ఎల్.కాంతారావు ప్రోగ్రాం చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, ఎస్ఎన్వి రామారావు, డా. సంతోష్ లయన్ రామలింగేశ్వరరావు, డా. స్వామి, లయన్. ఎ. జగదీష్, లయన్. శివ శంకర్ నాయుడు, లయన్ బి. రామకృష్ణ. లయన్ ఉమా మహేశ్వరరావు, మారుతి కళాళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

# గత 42 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న జగ్జీత్ సింగ్ దల్లేవాల్ కు ఏదైనా జరిగితే కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి..



## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు,

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 6 (అక్షరంన్యూస్)**

70 ఏళ్ల రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ జల్లె వాళ్ళు చేపట్టిన నిరాహార దీక్ష 42వ రోజుకు చేరుకుందని ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని అయినా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సూచనీయమని సిపిఎంజిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు అన్నారు.సోమవారం తల్లాడ దొడ్డ కృష్ణయ్య భవన్లో చెల్లమల్ల విట్టల్ అధ్యక్షతన సత్తుపల్లి నియోజకవర్గం వర్క్ షాప్ నిర్వహించారు,

ఈ సందర్భంగా నిన్న నాగేశ్వరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమిపాలవుతామని రైతు భరోసా ప్రకటించాలని విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలను ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం దాటిన కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో విఫలం అయింది అన్నారు, రుణమాఫీ రెండు లక్షలు చేయలేదని రైతు భరోసా 15000 ప్రకటించి రెండు సీజన్ల తర్వాత 12,000 ఇస్తామని రైతులను మోసం చేశారన్నారు ప్రకటించిన పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, ప్రకటించిన ఆరా హామీలను అమలుపర్చాలన్నారు, సంపద సృష్టిస్తామని చెప్పి 1,25,000 కోట్ల రూపాయలు ఒక్క సంవత్సరం విమర్శించారు కేసిఆర్ కేటీఆర్ ను కాంగ్రెస్ వాళ్ళు పెట్టడం కేసీఆర్ కేటీఆర్ కాంగ్రెస్ పెట్టడం తోనే సరిపోయిందని ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదన్నారు ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతుందని కేంద్రంలో రాష్ట్రంలో ప్రజా అవసరాలను పరిష్కరించడానికి కమ్యూనిస్టుల ఆవశ్యకత పెరుగుతుందన్నారు పాలకవర్గాలు లేకపోవడంతో గ్రామపంచాయతీలలో బ్లీచింగ్ పౌడర్ కొనే పరిస్థితి లేదన్నారు కేంద్రం నిధుల కోసం ఎన్నికల నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాచర్ల భారతి జాజిరి శ్రీనివాసరావు తన్నీరు కృష్ణార్జున మాదాల వెంకటేశ్వరరావు, శీలం సత్యనారాయణ రెడ్డి అయినాల రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 6 అక్షరం న్యూస్**

ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదే శించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.ప్రజల నుంచి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 26 దరఖాస్తులు ఇతర శాఖలకు సంబంధించి 16 దరఖాస్తులు వచ్చాయని, వీటిని సంబంధిత అధికారులకు కేటాయిస్తూ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలం, కల్వచర్ల గ్రామానికి చెందిన రాపెల్లి సాయి రెడ్డి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 89 లో 2 ఎకరాల 18 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఇది ధరణి లో నమోదు కావడం లేదని, మొఖ మీద ఎవరు ఉన్నారు విచారించి తగిన న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పెద్దబొంకూర్ గ్రామంలో ఊరు చెరువు నుంచి సాగు నీరు వెళ్ళేందుకు రైల్వే లైన్ కింది నుంచి పైప్ ఉందని, ప్రస్తుతం రైల్వే వాళ్లు ఆ పైప్ మూసి వేస్తున్నారని, తమ గ్రామానికి సాగునీటి సమస్య ఉందని దీని పరిష్కరించాలని కోరుతూ పెద్దబొంకూర్ గ్రామ రైతులు దరఖాస్తు చేసుకోగా ఈఈ నీటిపారుదల శాఖ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణం బండారి కుంటకు చెందిన చంద్రగిరి సోని తను పుట్టుకతో మూగ చెవిటి దానినని, ఇంటర్ వరకు చదువుకున్నానని, తమ కుటుంబం పేదరికంలో ఉన్నందున వికలాంగుల కోటాలో ఏదైనా శాఖలో ఉద్యోగం ఇప్పించి జీవనోపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా భారతదేశ సైటుకు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా

**ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి**
**జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి..**
**బీసి గురుకులాలలో కామన్ డైట్ అమలు పక్కాగా పర్యవేక్షించాలి..**
**3 జిల్లాల ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్...**

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరంన్యూస్)**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పారదర్శకంగా ఓటరు జాబితా ఉండాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి అన్నారు.సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా అధికారులతో ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాల మాయ దేవి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు పాల్గొనిఖమ్మం జిల్లాలో ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. ఓటర్ల తుది జాబితా వివరాలు, జనాభా ఓటర్ల నిష్పత్తి, మహిళలు, పురుషుల ఓటర్ల నిష్పత్తి, డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురణ తర్వాత వచ్చిన దరఖాస్తులు, వాటి స్థితిగతులు, ఓటర్ కార్డుల డెలివరీ వంటి పలు అంశాలను అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ, ఓటర్ల తుది జాబితాను విజయవంతంగా ప్రచురించినందుకు అధికారులు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కొంత తక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ సమయంలో మాత్రమే కాకుండా ఇతర సమయాల్లో కూడా స్వీప్ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించుకోవాలని అన్నారు. గతంలో చనిపోయిన పేర్లు తొలగించకుండా ఉన్నాయని, వాటిని ఈ ఓటర్ జాబితా సవరణ ద్వారా తొలగించారా లేదా వివరాలు ఆరా తీశారు. ఓటరు తుది జాబితా వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ హార్డ్ కాపీ అందజేయాలని అధికారులకు సూచించారు.

బీసి సంక్షేమ శాఖ పరిధిలో నడిచే గురుకులాలలో పిల్లలకు అందిస్తున్న కామన్ డైట్ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం పిల్లలకు కూరగాయలు, నాన్ వెజ్ భోజనం అందేలా చూడాలని, బీసీ సంక్షేమ హాస్టల్స్ ను ర్యాండంగా చెక్ చేయాలని అన్నారు. రోజు వారి కూరగాయలు రిపీట్ కాకుండా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ భోజన నాణ్యతను పరిశీలించాలని బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ కూడా అయిన బాల మాయాదేవి తెలిపారు.అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ,లి జిల్లాలో జనాభా ఓటర్ల నిష్పత్తి 695 ఉందని అన్నారు. నూతన ఓటర్ లకు ఓటరు కార్డులు ముద్రణకు పంపామని, జిల్లాలో 98.15 శాతం మేర ఓటర్ కార్డులు పంపిణీ పూర్తి చేశామని అన్నారు. ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో పారదర్శకంగా నిర్వహించామని, ప్రతి దశలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేసామని అన్నారు.ఖమ్మం జిల్లాలో చనిపోయిన ఓటర్ల తొలగింపుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ ద్వారా డెత్ సర్టిఫికెట్ సమాచారం తీసుకుని సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించి నిబంధనలను పాటిస్తూ చనిపోయిన వారి వివరాలను జాబితా నుంచి తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటికి సంబంధించి మొత్తం 12 లక్షల 30 వేల 572 ఓటర్లతో తుది ఓటర్ జాబితా తయారు చేశామని, మహిళలు పురుషుల నిష్పత్తి 1076 గా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత ఖమ్మం జిల్లాలో మొత్తం 8582 నూతన ఓటర్లను జాబితాలో నమోదు చేశామని, అదే సమయంలో చనిపోయిన 1641, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన 3472, రిపీటెడ్ వచ్చిన 127 పేర్లను తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 225 దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై వచ్చిన 21 వేల 549 దరఖాస్తులలో ఇప్పటివరకు 18 వేల 411 దరఖాస్తులను ఆమోదించామని, 3112 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో తుది ఓటర్ జాబితా ప్రచురించిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధులకు సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ అందించామని అదనపు కలెక్టర్ తెలిపారు.అనంతరం మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పి.ఓ. ఐ.టి.డి.ఏ. భద్రాచలం బి. రాహుల్, మూడు జిల్లాల ఈ.ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 8న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

## జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-06 అక్షరం న్యూస్**

జనవరి 8న సమీకృత జిల్లా కలెక్టరేట్లో గల పెరేడ్ గ్రౌండ్ నందు పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి పి వేణు గోపాల రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత నెలలో అలింకో క్యాంప్ లో పాల్గొని ఎంపికైన దివ్యాంగులకు మాత్రమే ఉపకరణాలు అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా అర్హులైన దివ్యాంగులు ఉంటే తిరిగి ఎంపిక చేసేందుకు అలింకో వారిచే క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, అట్టి తేదీలను త్వరలోనే దివ్యాంగులకు తెలియజేస్తామని అన్నారు.ప్రస్తుతం పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గత నెలలో నిర్వహించిన అలింకో క్యాంపులో ఎంపికైన దివ్యాంగులకు మాత్రమే జనవరి 8న ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని దివ్యాంగులు దీని గమనించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# కోర్టు దిక్కరణ కేసులో తీర్పు నిలుపుదల

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 06 :**

కోర్టు దిక్కరణ కేసులో రఘునాథపల్లి ఎస్ఐ డి.నరేష్ కు సోమవారం ఊరటలభిం చింది. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి నిందితున్ని అరెస్టు చేశారన్న విషయంలో ఎస్ఐ నరేష్ కు 27డిసెంబరు 2024న హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును అప్పీల్ చేయగా, హైకోర్టు డివిజనల్ బెంచ్ అట్టి ఉత్తర్వులను నిలుపుదల చేస్తూ సోమవారం ఉత్తర్వులను జారీ చేయడంతో ఎస్ఐకి ఊరట లబించినట్టయింది. జనగామ జిల్లా తరిగొప్పుల ఎస్ఐగా డి.నరేష్ పని చేస్తున్నప్పుడు ధాన్యం అమ్మకాల విషయంలో తరిగొప్పుల పోలీస్ స్టేషన్ లో 11 ఫిబ్రవరి 2023న గొలుసు నర్సయ్యపై కేసు నమోదయింది. దీంతో నర్సయ్య హైకోర్టును ఆశ్రయించగా, సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసి చట్ట ప్రకారం దర్యాప్తు చేయాలని ఎస్ఐని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎస్ఐ నరేష్ 17 ఫిబ్రవరి 2023న నర్సయ్యను అరెస్టు చేసి రిమాండ్ కు పంపాడు. దీంతో నర్సయ్య దాఖలు చేసిన కోర్టు దిక్కరణ పిటిషన్ ను విచారించిన హైకోర్డు సింగిల్ బెంచ్ ఎస్ఐ నరేష్ కు 27 డిసెంబర్ 2024న వారం రోజుల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించిన విషయం విదితమే.

# బొడ్డు నాగేశ్వరరావుకు గాన కోకిల అవార్డు ..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరంన్యూస్)**

రచన గాయకుడు ఉద్యమ కళాకారుడు బొడ్డు నాగేశ్వరావు కు గాన కోకిల అవార్డు లభించింది.

కడు భీవరికంతో పుట్టి రెక్కాడితే డొక్కాడని నాగేశ్వరావు ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామనికి చెందినవాడు. తను నమ్ముకున్న గాళానే కన్నతల్లిగా భావించి " పాటకే ప్రాణంగా ఆటనే ఆయువు గా పెట్టుకొని బ్రతుకుతున్న బొడ్డు నాగేశ్వరరావుకు ఫీపుల్స్ మూమెంట్స్ సంస్థ అధ్యర్యంలో ప్రతి యేటా సామాజిక కళారంగాలలో విశిష్ట సేవలు చేసిన వారికి పురస్కారం ఈ ఏడాది బొడ్డు నాగేశ్వరరావుకు వరించింది. ముస్మాబాద్ పట్టణంలో సంస్థ ఆధ్యర్యంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి చేతులు మీదుగా నాగేశ్వరరావు కు ఈ పురస్కారం అందుకునాడు. నాగేశ్వరరావు గత 20 సంవత్సరములగా వివిధ కళారూపాలు, సామాజిక కార్యక్రమాలు ద్వారా తను వ్రాసి పాడిన ఉద్యమ గీతాలు, కరోనా మహ్మమారిపై వ్రాసిన పాటలు ఆకట్టుకున్నాయి. దేశానికి వెన్నుముక అయినా రైతు, జవాన్లపై పాడిన గీతాలు బతుకమ్మ పాటలు, సామాజిక గీతాలకు ఈ అవార్డు లభించింది. నాగేశ్వరరావుకు ఈ అవార్డు లభించడం పట్ల నాతోటి కళాకారులు, స్నేహితులు, ప్రజా పతి నిధులు హర్షం వ్యక్తం చేశారు.


# నిడిగొండ ఊర చెరువు తూము పరిశీలన

**జనగామ /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) జనవరి 06:**



యాసంగి సీజన్ లో రైతులకు సాగు నీరు అందించడానికి ఇరిగేషన్ అధికారులుసత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియ%శీ% శ్రీహరి ఆదేశాల మేరకు మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి సోమవారం మండలంలోని నిడిగొండ ఊర చెరువుతో పాటు పీడర్ కెనాలకు అవసరమైన స్థలంను పరిశీలించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ చెరువు తూము మరమ్మతు పనులు చేపడితే రైతులకు సాగు నీరు అందించడం సాధ్యమవుత ఉందని అన్నారు. మారజోడు రాంబాబు ఇరిగేషన్ ఎఈ గీత తో ఫోన్ లో మాట్లాడుతూతూము మరమ్మతు పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టి, యాసంగి సీజన్ లో రైతులకు సాగు నీరు అందించేటట్లు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. కార్య క్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, నిడిగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ మియా, కొలిపాక రాజకుమార్, మాల్ల వీరస్వామి, బెజ్జం వెంకట రెడ్డి, మల్లయ్య, గంగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 06(అక్షరం న్యూస్)**

ఓదెల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో వై రమేష్ ఎం ఈ ఓ అధ్యక్షతన మండలంలోని పిఎస్,యుపిఎస్,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించిన. ఎంఈఓ మొదటగా మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి విద్యాభివృద్ధికి కృషి చేసిన శ్రీమతి సావిత్రిబాయి పూలే జన్మదినమును పురస్కరించుకొని ఓదెల మండల మహిళా ప్రధానోపాధ్యాయులకు ఘనంగా శాలువులతో సన్మానం చేశారు అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం మండలంలోని అన్ని పాఠశాలలో ముఖ గుర్తింపును ఆప్ లో హాజరు వేసుకోవాలని . అదేవిధంగా పరీక్ష పై చర్చ రిజిస్ట్రేషన్, అపార్ జనరేషన్, ఎఫ్ ఎల్ ఎన్ మరియు సిసిఈ మార్కుల అప్డేషన్, ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయుల సెల్ఫ్ అప్రైజల్, పదవ తరగతి స్పెషల్ క్లాసుల గురించి మరియు ఆరు నుండి తొమ్మిదవ తరగతిలో స్టడీ అవర్ గురించి, ఒకటి నుండి ఐదవ తరగతిలో విద్యార్థులు తెలుగు మరియు ఇంగ్లీషును ధారాళంగా చదవడం అనంతరం ఉపాధ్యాయుల యొక్క సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాధా మేడమ్ ఈ నెలలోనే పదవీ విరమణ ఉన్నందున మేడం శాలువలతో సన్మానించడం జరిగింది ఓదెల కస్టర్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వి. పద్మ మరియు పొత్కపెల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. సాంబయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు జనవరి 10 లోపు మైనారిటీలు దరఖాస్తులు చేసుకోవాలి ...

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరంన్యూస్)**

జనవరి 10 లోపు మైనారిటీలు బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ పోటీ పరీక్షలైన గ్రూప్ -1 ప్రిలిమ్స్, గ్రూప్-2, గ్రూప్ -3 , గ్రూప్ -4 పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమీషన్, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు, బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు ఖమ్మం జిల్లాలో 4 నెలల పాటు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.డిగ్రీ పూర్తి చేసుకున్న అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, ఆదాయ, కుల దృవీకరణ, డిగ్రీ మార్క్స్ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (2) జతచేసి జిల్లా కలెక్టరేట్ రెండవ అంతస్థు ఎస్-29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో జనవరి- 10వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని ఇతర వివరాలకు 9704003002 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

### పెన్షన్ పెంచాలని శ్రీ నంబులాద్రి స్వామి కి ముడుపు కట్టి

# వినూత్న రీతిలో ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల నిరసన ఉద్యమం !



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ ఈపీఎస్ – 95 రిటైర్డ్ ఉద్యోగుల కు హైయ్యర్ పెన్షన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా అది ఇంతవరకు అమలు కావడంలేదు. అలాగే ఇప్పటివరకు మినిమమం పెన్షన్ వెయ్యిరూపాయలనుండి 7500/- డి ఎ తో తోకూడిన పెన్షన్ ఇవ్వాలని ఎన్ని సంవత్సరాలు పోరాడినా ఫలితం లేదు. అందుకని ఈరెండు రకాల పెన్షన్ అడ్డంకులు అన్ని తొలగి మాకు హయ్యర్ పెన్షన్ రావాలని ఒక ఉద్యమంలా మూకుమ్మడిగా పూజలు చేసి నంబులాద్రి స్వామి కి ముడుపు కట్టి ఇటు దేవునికి విన్నపం అటు ఎన్టీపీసీ, ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులకు అధికారులకు కేంద్ర ప్రభుత్వానికి కూడా మా నిరసన తెలియజేశారు. మొత్తం 50 మంది రిటైర్డ్ ఎన్టిపిసి ఉద్యోగుల కుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సతీసమేతంగా రేవా నాయకులు, ఆకుల రాంకిషన్, సట్టు ముత్యాలు,తిరుమల సురేందర్, దూడ పోచయ్య, దేవ లాలయ్య , కొలిపాక మల్లయ్య, ఏడెల్లి వెంకటేశ్వర్లు, ఎం. రాం నారాయణ, ఆర్. రాజేశం, అంబటి సత్యనారాయణ, హరకర గోపాల్ రెడ్డి, అక్కపాక రాజయ్య, మూల లక్ష్మయ్య, బుర్ర రాజయ్య గౌడ్, తాడూరి రాజయ్య గౌడ్, చట్ల కనకయ్య గౌడ్,%+% సాంబమూర్తి, ఎస్. వెంకయ్య,.ఈ పురుషోత్తం రావు మొత్తం 50 మంది పాల్గొన్నారు. ఇలాగే ఓదెల, సుందిళ్ల, కొండగట్టు, వేములవాడ, యాదగిరి గుట్ట మొదలగు అన్ని దేవస్థానాలకు ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగులం సామూహికంగా వెళ్లి పూజలు జేసి హయ్యర్ పెన్షన్ కై ముడుపులు కడుతాం అని రేవా అధ్యక్షులు రామ్ కిషన్ తెలిపారు.

## రామగుండం కమిషనరేట్ పరిధిలో చైనా మంజా నిషేదం

### నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు...



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఒక ప్రకటన లో తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు రామగుండము పోలీస్ కమీషనరేట్ లో చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదేక్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని సీపీ గారు తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న దయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ పోలీస్ కమిషనర్

## ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సోమవారం యువజన కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలోరాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ భూములన్నింటికి ఎకరాకు 12 వెయ్యిల రూపాయలు చొప్పున రైతు భరోసా పథకం, అలాగే వ్యవసాయ భూములు లేని రైతులకు సంవత్సరానికి 12వేల రూపాయల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సహాయం చేయాలని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించిన ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం మరియు స్వీట్ల పంపిణీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాదరబోయిన రవికుమార్, దిటి బాలరాజు, మాట్లాడుతూ....కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నాము. ఈ పథకాలన్నీ జనవరి 26 వ తేదీ రిపబ్లిక్ దినోత్సవం నుంచి ప్రారంభమవుతాయి. ఆరోజుకు ఒక ప్రత్యేకత ఉంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 26 నుంచి ఈ పథకాలన్నింటినీ అమలు చేయాలని నిర్ణయించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాతపల్లి ఎల్లయ్య, కొలిపాక సుజాతా, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, నాయన ఓదెలు, చుక్కల శ్రీనివాస్, యుగంధర్, సింహాచలం, దాసరి విజయ్, ఆడెపు దశరథం, నజీముద్దీన్,గడ్డం శ్రీనివాస్, మాలెం మధు, బుర్ల శ్రీనివాస్, ఎండి గఫూర్, బాబు మియా, కూడుదల శివ, వెంకటరమణ, మద్దెల శ్రీనివాస్, పూసల శ్రీనివాస్, సది, అల్లి శంకర్, గౌస్ బాయ్, ఆవిద్, నాంపల్లి, దొంతుల కిరణ్, శోభ, శారద, రజిత, కనక లక్ష్మి, సుజాత, పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బంగారు పథకాన్ని సాధించిన కేకే రెడ్డి పాఠశాల

### వ్యాయామ ఉపాధ్యాయుడు శివకుమార్.



**తెలకపల్లి జనవరి6 (అక్షరం న్యూస్)**

మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఏం శివకుమార్ ఆదివారం హైదరాబాదులోని గచ్చిబౌలిలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 05 కిలోమీటర్ల నడక పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని, మరియు హ్యామర్ త్రోలో రజత పథకాన్ని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే.లక్ష్మారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బంగారు పథకాన్ని సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం శివ కుమార్ ని కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్, మండల ప్రజలు, అధికారులు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే కార్తీక్ కుమార్, ఉపాధ్యాయులు ఎండి పాష, కిషోర్ మహారాజు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్1 వ్యాయామ ఉపాధ్యాయుని అభినందిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి

### -రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి... జిల్లా జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్.

**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి.6**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జిల్లా జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని తొర్రూరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, ఎన్నికల ముందు రైతు భరోసా రూ..15 వేలు ఇస్తా అని చెప్పి ఇప్పుడు రూ.. 12 వేలు ఇస్తా అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిన సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి సంఘీభావంగా ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పైన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల ముందు ఒక మాట, ఇప్పుడు ఒక మాట మాట్లాడం హాస్యాస్పదమని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పక తప్పదని అన్నారు. ఎన్నికల ఆమెని అమలు చేసేవరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాట చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మండల



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, తొర్రూర్ మండల, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కాలు నాయక్ మాజీ కో ఆప్షన్ ఎస్కే అంకుష్ ఫ్యాక్స్, మహిళా నాయకురాలు కల్లూరి కళావతి, డైరెక్టర్ జనార్ధన్ రాజు రాయిశెట్టి ఉపేందర్, రాయిశెట్టి వెంకన్న, కర్నే నాగరాజు, గుగులోతు శంకర్, ముద్దం వీరారెడ్డి మయూరి వెంకన్న, దామోదర్ రెడ్డి, లీగల వెంకట్ రెడ్డి, మంగళంపల్లి ఆశయ, తూర్పాటి రవి, మహంకాళి భూపతి, మెకానిక్ రాజు, శీలం లింగన్న, టిఆర్ఎస్వి స్టేట్ సెక్రెటరీ రాజ్ కుమార్, డిష్ శీను, టీ కు నాయక్, వీరేష్ మాచర్ల, కొండ వెంకన్న ,మాజీ సర్పంచ్ బిక్షపతి, జాటోత్ సురేష్ బొలగాని వెంకన్న బుర్రి మురళి వాసు గుండాల రంజిత్ ,దోనుక సైదులు కిన్నెర ముఖేష్ ,దీకొండ శ్రీనివాస్ ,రాంబాబు తొర్రూర్ బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డు అందుకున్న సంజీవ్ కుమార్



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జనవరి 6, అక్షరం న్యూస్.**

లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడిగా మాటేటి సంజీవ్ కుమార్ ఎంపికయ్యారు. ఆదివారం లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో లయన్ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి వైస్ ఛాన్సలర్ కాకతీయ, పాలమూరు యూనివర్సిటీ చేతుల మీదుగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డును అందుకున్నారు. ఉత్తమ జిల్లా లయన్స్ క్లబ్ అవార్డు అందుకున్నారు, ఉత్తమ జిల్లా కోశాధికారిగా పూసాల సాంబమూర్తి అవార్డు అందుకున్నారని మాటేటి సంజీవ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవ చేయడంలో సదా ముందు వరుసలో ఉంటుందని, అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జూలూరి అశోక్,ఆడెపు సదానందం,జూపల్లి తిరుమల్ రావు,ఎరబల్లి సుధీర్ రావు,పల్లా అనిల్,హరహ చక్రవర్తి,నోముల వేణు గోపాల్,నరేందర్, కోడూరి సతీష్,కోడూరి వెంకటేశం,సతీష్, దాసరి ప్రసాద్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో రాణించి విజేతలుగా నిలవాలి... జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి.6**

రాష్ట్రస్థాయిలో విద్యార్థులు రాణించి విజేతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల పోలేపల్లి సెజ్ లో ఆరో తారీకు నుంచి తొమ్మిదవ తారీకు వరకు జరగబోయే రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనుటకు జిల్లాస్థాయిలో విజేతలైన 8 ఇన్స్పైర్ ప్రాజెక్ట్స్ సంబంధించిన విద్యార్థులు, రాష్ట్ర బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలైన 13 ఎగ్జిబిట్ లకు సంబంధించిన విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు మొత్తం 37 మంది రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనుటకు సోమవారం కలెక్టరేట్ ప్రాంగణం నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మీ మీ ఎగ్జిబిట్ ల ను చక్కగా ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో కూడా విజేతలు కావాలని తెలియజేస్తూ జెండా ఊపి విద్యార్థుల బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో విజేతలైన మీరందరూ కూడా రాష్ట్రస్థాయిలో కూడా మహబూబాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బి.అప్పారావు, హెడ్మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరాం, ప్రధానోపాధ్యాయులు సంక బద్రి నారాయణ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి ఏరియాలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి ఏరియాలో కొంతమంది యువకులు గంజాయి సరఫరా చేస్తున్నారు అనే సమాచారం మేరకు ఎన్టిపిసి ఎస్ఐ టి ఉదయ్ కిరణ్ తన సిబ్బంది యుక్తంగా ఎన్టిపిసి పిటిఎస్ సర్కిల్ వద్ద ఇద్దరు యువకులు గంజాయి తో పట్టుబడగా వారిని అదుపులోకి తీసుకొని ప్రొసీజర్ ప్రకారం విచారించగా వారి పేర్లు హ్రితిక్ బిహారి తండ్రి పేరు హజారి బిహారి 23 సంవత్సరాలు నివాసం ప్రగతి నగర్ ఎన్టీపీసీ మరియు గుండ్ల రవివర్మఏ పీటర్ తండ్రి పేరు ఎల్లయ్య, 32 సంవత్సరాలు మాదిగ నివాసం పీకే రామయ్య కాలనీ ఎన్టిపిసి,వారు ఎన్టిపిసి లోని కాజీపల్లికి చెందిన మేకల అభిలాష్ అలియాస్ అభి అనే వ్యక్తి వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి వారి ఏరియాలో ఎక్కువ ధరకు అమ్మడానికి తీసుకువెళుతుండగా పోలీసు వారు వారిని అదుపులోకి తీసుకొని నిందితుల వద్ద నుండి 225 గ్రాముల గంజాయిని స్వాధీన పరచుకోనైనది. అనంతరం నిందితులను పట్టుబడిన గంజాయిక్తంగా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనది. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లు జగ్గు శ్రీను, మల్లేశం, ఏం ను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు.

## చైతన్యపురి కాలనీలో హఠాత్తుగా మహిళ మృతి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

చైతన్యపురి కాలనీకీ చెందినతిప్పట్ల కమల ఆదివారం రాత్రి ఆటాత్తుగా మరణించింది. మద్యం తాగే అలవాటు ఉన్న కమల నిన్నటి రోజు అనగా05/01/2024 ఆదివారం రోజున ఆమె పనిచేస్తున్న ఇటుకల కంపెనీకి సెలవు దినం కావడంతో ఆరోజు ఉదయం నుండి ఏమి తినకుండా తాగుతుండడంతో సాయంత్రం అందాద 08:30 గంటల సమయంలో ఇంటి దగ్గరలో గల వారితో మాట్లాడుతూ సడన్గా తనకు తాను కింద పడిపోవడంతో తన కొడుకు సందీప్ ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకపోయి చేర్పించగా ట్రీట్మెంట్ పొందుతూ అదే రోజు రాత్రి అందాద 10:07 గంటల సమయంలోచనిపోయింది అని అక్కడి డాక్టర్లు తెలిపారు ఆమె కొడుకు సందీప్ ఫిర్యాదు మేరకు ఎన్టిపిసి ఏఎస్ఐ తిరుపతి దర్యాప్తు చేపట్టారు.

## హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షణా తరగతుల కార్యక్రమం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 6, అక్షరం న్యూస్.**

ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్ లో సోమవారం రోజు విద్యార్థులకు హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షణా తరగతులు నిర్వహించారు. ఇంటర్మీడియట్ డైరెక్టర్ సూచనల మేరకు హెల్ప్ ప్రోగ్రాం ద్వారా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ట్రైనర్లు ఎ.రాజేందర్, పి శంకరయ్యలు శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థిని ,విద్యార్థులు మానసిక ఒత్తిడిలకు లోను కాకుండా పరీక్షలకు స్వేచ్ఛాయుత వాతావరణంలో హాజరయ్యే విధంగా ఈ తరగతులు దోహదం చేస్తాయని వివరించారు. ఈ తరగతులకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రామచంద్ర రెడ్డి, హెల్ప్ ఇంచార్జ్ గణేష్, అధ్యాపకులు దేవేందర్ సునీల్, రాజేందర్, విక్రమ్, నిర్మల, రమేష్, అరుణ, శ్రీధర్, వాలంటరీలు రమాదేవి, శివప్రసాద్ పాల్గొన్నారు.

## గురుగోబింద్ సింగ్ జయంతి సందర్భంగా శిక్కుమతస్తుల భారీ ర్యాలీ..!

**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా రామగుండం ఇన్‌చార్జ్ లికందుల సాంధ్యారాణిలి..!**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో బిజేపి సీనియర్ నాయకులు తోట కుమారస్వామి ఆధ్వర్యంలో సిక్కు మతస్తుల గురువు గురుగోబింద్ సింగ్ జయంతి సందర్భంగా సోమవారం ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి హాజరై ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. గురుగోబింద్ సింగ్ గారు ధర్మం కోసం, ప్రజల కోసం అందించిన సేవలను,వారి ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసారు..ఆధ్యాత్మికంగా, సామాజికంగా గురుగోబింద్ సింగ్ జయంతి ఉత్సవం మనందరికీ ప్రేరణ కలిగించే పర్వదినమని అన్నారు.కార్యక్రమంలో సాంధ్యారాణి తమ ప్రత్యేక ప్రతిభతో కర్రసాము ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శనపై సిక్కు సమాజం సభ్యులు ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు మేరుగు హన్మంతు గౌడ్,కోమల మహేష్,పల్లికొండ నర్సింగ్ మరియు రఘుబీర్ సింగ్ , భీం సింగ్,అజీత్ సింగ్,బచన్ సింగ్,విక్రం సింగ్,రంజీత్ సింగ్,మంగల్ సింగ్,డోనాలత్ సింగ్,జర్నల్ సింగ్,అర్జున్ సింగ్,జీత్ కౌర్,కమల్ కౌర్,బసత్ కౌర్,రాజ్ కౌర్,అన్ను కౌర్,కిరణ్ కౌర్ తదితరులు పాల్గొన్నారు .

## జనగామ గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి ఆర్జీ. 1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ ఏరియా ఆసుపత్రి విభాగం ద్వారా సింగరేణి ప్రభావిత గ్రామమైన జనగామ గ్రామములో సోమవారం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు లో సాదారణ జబ్బులు, మధుమేహం, బీపీ యొక్క లక్షణాలు, దుష్ప్రభావాలు మరియు నివారణ చర్యల గురించి పలు సూచనలు సలహాలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కారం పద్మ గారు తెలియజేస్తూ సాదారణ జబ్బులు, బి.పి, మధుమేహం ఉన్నవారు మందులు క్రమం తప్పకుండా వాడుతూ నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. మధుమేహం వచ్చే అవకాశాలు ఎవరికి ఎక్కువగా ఉంటాయి మరియు మధుమేహ వ్యాధి లక్షణాలు గురించి వివరించడం జరిగినది. సాదారణంగా దీర్ఘకాలిక సమస్యల గురించి వివరించడం జరిగింది. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో గుర్తించి వైద్యులను సంప్రదించాలి అని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం ద్వారా మధుమేహ వ్యాధిని నివారించవచ్చు అని నివారణ-నియంత్రణ కు సంబందించిన వివిధ మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గం రవి కార్పోరేటర్ జనగామ కవిత 103 మంది గ్రామస్తులు తమ ఆరోగ్య పరిరక్షణ కొరకు మెడికల్ చెకప్ చేయించుకున్నారు.

## మానవత్వంతో మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 06 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన గొల్లపల్లి మధు ఇటీవల స్వర్గస్తులైనారు వారిది నిరుపేద కుటుంబం మరియు వారి భార్య తిరుప చెవిటి,ముగా అయినప్పటికీ కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. భర్త చనిపోయిన తర్వాత వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గొల్లపల్లిమధు మిత్రులు ఎంపటి శశి కుమార్ ఆధ్వర్యంలో ఓసీపీ టు ,రిలే ఎ కార్మికులు , పన్నూరు గ్రామ కుమ్మరి కుల సంఘం వారి కుల బంధువుల సహకారంతో 40000 రూపాయలను జమ చేసి సోమవారం తిరూప కు అందజేయడం జరిగింది.మా మిత్రుడు గొల్లపల్లి మధు భౌతికంగా దూరం అయిన మానసికంగా ఎపుడు మా మదిలో ఉంటాడు అని ,మిత్రుడి కుటుంబానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఒర్రె సదయ్య, మర్రి సంతోష్, భాస్కరరావు, రవిశంకర్, సదానందం ,బర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లో నూతనంగా ఎస్ ఎస్ ఎల్ ఫ్యామిలీ రెస్టారెంట్ పునః ప్రారంభం..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 6 (అక్షరంన్యూస్)**

వైరాలో తల్లాడ రోడ్డు లోని శ్రీ సాయి లక్ష్మీ వే బ్రిడ్జి పక్కన ఎస్ ఎస్ ఎల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను సోమవారం ఉదయం పునః ప్రారంభించారు. ప్రారంభోత్సవ ఆఫర్గా ప్రతి ఫ్యామిలీ ప్యాక్ 650 రూపాయల కొనుగోలుపై మినీ బిరియాని ఉచితంగా ఇస్తున్నామని ఎస్ఎస్ఎల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రొప్రైటర్ పెద్దిరెడ్డి హరిబాబు తెలిపారు అదేవిధంగా క్యాటరింగ్ సదుపాయం డోర్ డెలివరీ సౌకర్యం ఆర్డర్ ఇచ్చిన వారికి పంపుతామని నిర్వాహకులు తెలిపారు కావున మా వ్యాపార అభివృద్ధికి సహకరించవలసిందిగా వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాజీ శాసనసభ్యులు రాములు నాయక్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైరా లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాప మురళీకృష్ణ ఉంద్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు చింత నిప్పు వెంకటయ్య చింతోజు నాగేశ్వరరావు మిట్టపల్లి నాగి వార్త రిపోర్టర్ కొత్త వెంకటేశ్వరరావు ఊరుకొండ వెంకటేశ్వరరావు చెరుకూరు శ్రీనివాసరావు అబ్బూరి రమేష్ మరికంటి రాంగోపాల్ పిల్లలమర్రి శ్రీకాంత్ పోలా శ్రీనివాసరావు కట్ల రంగారావు కట్ల సంతోష్ దొడ్డ పుల్లయ్య పొదిలి హరినాథ్ నూతి సత్యనారాయణ పులి కృష్ణార్జునరావ్ డాక్టర్ దారెల్లి కోటయ్య చింత నిప్పు మురళీధర్ రావు పోసూరి శ్యామ్ దాసరాజు కుటుంబరావు పెనుగొండ ఉపేందర్ రావు కొల్లా రాంబాబు పెద్దిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసి కోట్లు గడిస్తున్న వ్యాపారి

**-అధికారుల అరసత్వం వెనుక ఆంతర్యం ఏమిటి...? -జిల్లా నడిబొడ్డున ఎకరం 34 గుంటల భూమి కబ్జా. -జిల్లా కలెక్టర్ ఆదేశించిన అమలు చేయని అధికారులు. -పట్టణ ప్రణాళిక అమలు ఎక్కడ...?**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 6**

వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, ప్రతి మాసం అద్దె రూపాన కోర్టు గడిస్తున్న వ్యాపారిపై చర్య తీసుకుని, ప్రభుత్వ భూమిని సాధనం చేసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా సంయుక్త కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో భీమా నాయక్ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పురపాలక శాఖ పరిపాలన అధికారి లెనిన్ వత్సల్ టోప్పా కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదుట గల సర్వే నెంబర్ 107లోని కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి 1ఎకరం.34 గుంటల భూమిని ఓ ప్రముఖ వ్యాపారి అక్రమంగా సుమారు 30 సంవత్సరాలుగా ఆక్రమించుకొని, అట్టి భూమిలో మిల్లు, వ్యాపార సముదాయాలు నిర్మాణం చేసి ప్రతి మాసం అద్దె రూపేనా కోట్లు గడిస్తున్న సదరు వ్యాపారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుని, అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై గతంలోనే జిల్లా కలెక్టర్ అట్టి భూమిని స్వాధీనం చేసుకోవాలని కింది స్థాయి అధికారులకు ఆదేశించిన వాటిని అమలు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తాము సమర్పించిన వినతి పత్రంపై జిల్లా జాయింట్ కలెక్టర్ మహబూబాబాద్ సబ్ డివిజనల్ అధికారి పిలిచి ఫిర్యాదును స్వీకరించి త్వరలోనే క్షేత్రస్థాయిలో వెళ్లి విచారణ చేసి తనకు నివేదికను సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఏది ఏమైనా ఇట్టి విషయంలో న్యాయం జరగకుంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని, రాష్ట్ర రెవెన్యూ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆపమని హెచ్చరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో హెచ్ పీఎస్ జిల్లా ప్రధాన సలహాదారుడు బాణోత్ విష్ణు నాయక్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్, వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాందాస్ నాయక్,కార్యదర్శి బాలు నాయక్,పట్టణ బాధ్యుడు సోమోజి నాయక్,కురవి మండల అధ్యక్షులు శ్రీను నాయక్,బయ్యారం మండల బాధ్యుడు చంద్రశేఖర్ ఆజాద్ నాయక్,కొప్పుల కిరణ్,భూక్యా చిట్టి నాయక్,జవహర్ లాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

# రైతులలకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ..

## రైతు భరోసా గా పదిహేను వేలు అందించాలి..

## మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 6 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సంఘీభావాన్ని తెలుపుతూ ఈ రోజు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.అధిష్ఠానం పిలుపు మేరకు తల్లాడ మండల కేంద్రంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నాయకత్వంలో తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి పాల్గొన్న రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఆ కార్యక్రమానికి హాజరై ఈ సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను మోసం చేసింది అన్నారు. రైతులకి రైతు భరోసా పదిహేను వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చి పన్నెండు వేలు ఇస్తామని ప్రకటించారు, అదే విధంగా రైతు ఋణ మాఫీ చేయటం కూడా సక్రమంగా జరగలేదన్నారు. సన్న ధాన్యానికి ఇచ్చే బోనస్ కూడా కొంతమంది రైతులకు అందలేదని అన్నారు, బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెమ్ వీరా మోహన్ రెడ్డి, తల్లాడ రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు దగ్గిదేవర వెంకట్ లాల్, బిఆర్ఎస్ పార్టీ తల్లాడ టౌన్ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు (జి.వి.ఆర్) బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు షేక్ యూసుఫ్. జోనల్ పార్టీ అధ్యక్షులు దిరిశాల దాసురావు, బద్ధం కోటి రెడ్డి, రుద్రాక్ష బ్రహ్మం, కేతినేని చలపతి రావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, తెలగవరం మాజీ సర్పంచ్ ముప్వ మురళీ, నూతనకల్ మాజీ ఎంపీటీసీ మోహన్, కోడూరు వీరా కృష్ణ, కృష్ణార్జున రావు, ముద్దునూర్ మాజీ సర్పంచ్ అంబేత్కర్, మంగాపురం మాజీ సర్పంచ్ వరపర్ల ఉదయ్, మాల్సూరు తండా మాజీ సర్పంచ్ లింగా, కుర్నవల్లి మాజీ సర్పంచ్ శివ రెడ్డి, హుసేన్ , పోతురాజు వెంకటయ్య, ఎక్కిరాల పాపులు , పినపాక మాజీ సర్పంచ్ వజ్రాల రామిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ కాంపాటి జమలయ్య , అద్దంకి వెంకటేశ్వర్లు ,తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి కాంపటి శశి కుమార్, టౌన్ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను, సొసల్ మీడియా విభాగం పమ్మి కృష్ణారావు, యువజన నాయకులు గంజాయి శివ, మడిపల్లి సుధాకర్, మాలోత్ బాలాజీ, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల సర్వ సభ్య సమావేశం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

గోదావరిఖని కోదండ రామాలయంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఐదుగురు సభ్యులతో కూడిన హడక్ కమిటీని ఎన్నుకున్నట్లు సభ్యుడు చల్లా రవీందర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ గుమ్మడి కుమారస్వామి మాట్లాడుతూ రాబోయే కుంభమేళా పూజా కార్యక్రమానికి ఐదుగురు సభ్యులతో కూడిన హడక్ కమిటీ నియామకం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కమిటీని పూర్తిస్థాయి అయ్యప్ప స్వాముల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ హడక్ కమిటీలో గుమ్మడి కుమారస్వామి, అడ్డాల రామస్వామి, చల్లా రవీందర్ రెడ్డి, బేబీ శ్రీనివాస్, ఆవునూరి శంకర్ ను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ గురుస్వామి హనుమంతరావు, ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ, మాజీ మేయర్ గురు స్వాములు కొంకటి లక్ష్మీనారాయణ, కౌటం బాబు, గట్టయ్య, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సేవకులు తుమ్మ సురేష్ కుమార్, వడ్డేపల్లి దినేష్, గంప శ్రీనివాస్, పరస రామస్వామి, తిరుపతి, జక్కుల నరహరి, పోరండ్ల ప్రవీణ్, డి.ఆర్ రాజమౌళి, కొమరవెల్లి రాకేష్, కలవల సతీష్, రామకృష్ణ, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## పలువురికి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు

## రిలే పరుగు పోటీల్లో రజిత పథకం సాధింపు






**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 06 అక్షరం న్యూస్:**

రిలే పరుగు పోటీల్లో రజక పథకం సాధించి ఆదర్శపయంగా నిలిచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లారపు శంకర్. రామగిరి మండలం కల్వచర్ల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(హిందీ) గా పనిచేస్తున్న మల్లారపు శంకర్ హైదరాబాద్ లోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో జరిగిన 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపియన్షిప్ పోటీలలో 4%ఇ%100 (400 మీటర్ల) రిలే పరుగు విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలో పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొని ద్వితీయస్థానంలో నిలిచి రజత పతకం పొందారు. 55ం పురుషుల విభాగం ఐదు కిలోమీటర్ల నడక పరుగులో కూడా పాల్గొన్నారు.పెద్దపల్లి జిల్లా భోజన్నపేటకు చెందిన మల్లారపు శంకర్ భారత స్కాట్ సెండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ గా కొనసాగుతున్న తను పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులకు హిందీతో పాటు ఖాళీ సమయంలో పలు క్రీడలలో తర్ఫీదునిస్తూ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఇస్తున్నారు.తెలంగాణ వ్యాప్తంగా 19 జిల్లాల నుండి 930 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ ఈవేంట్లో పెద్దపల్లి జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గజ్వెల్లి పురుషోత్తం, కళ్లెం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాస్టర్స్ క్రీడాకారులతో పాల్గొని రెండు స్వర్ణ, నాలుగు రజిత, మరియు ఆరు కాంస్యలతో 12 పతకాలు పొందగా మొదటిసారి పాల్గొని రజత పతకం పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు మల్లారపు శంకర్ తెలిపారు.తనను ప్రోత్సహించి, అవకాశం కల్పించిన పెద్దపెల్లి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తోటి ఉపాధ్యాయుడు రజత పతకం పొందడం పట్ల కల్వచర్ల జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# ఇందిరమ్మ పథకంపై ఆంక్షలు ఎత్తివేయండి..శ్రీకాంత్, విక్రమ్

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరంన్యూస్)**



అడ్డుగోడలు ఆంక్షలను పెట్టి అర్హులను ఇందిరమ్మ పథకం ద్వారా ఎంపిక చేయకపోతే ఆందోళన తప్పదు అని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ హెచ్చరించారు. పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ షఫీ ఉల్లాల్ కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షల లబ్ధిదారులు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో నివాసం వుంటే వారి ప్రభుత్వం స్థలం రఘునాథ పాలెం మండల పరిధిలో వుందని పేరుతో అధికారులు వారిని ఎంపిక చేయడం లేదు అని ఆరోపించారు. ఖమ్మం అసెంబ్లీ పరిధిలో ఇందిరమ్మ ఐదు లక్షల లబ్దిదారులు ఎక్కడ నివాసం వున్నా వారికి అసెంబ్లీ పరిధిలో ఎక్కడ ప్రభుత్వ స్థలం వున్న అర్హులకు ఈ పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ పథకం లబ్ధిదారుల ఎంపిక వుండాలని, కానీ అక్కడ అక్కడ ఇందిరమ్మ కమిటీ సభ్యుల పేరుతో కొద్ది మంది రాజకీయాలకు అవకాశం ఇస్తున్నారు అని ఆరోపించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తింపు చేసి ఒకేసారి ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎం ఏ జబ్బర్, ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, ఎస్ కె మీరా సాహిబ్, భుక్యా శ్రీనివాసరావు, వజేనేపల్లి శ్రీనువాసురావు, ఉపేంద్ర, ఎస్ కె నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించండి...

### వైరా పట్టణ కమిటీ సమావేశంలో భూక్యా వీరభద్రం



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 6 (అక్షరంన్యూస్)**

ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీని ఆదరించి తెలంగాణ రాష్ట్రం నాలుగవ మహాసభల జయప్రదానికి అందరూ సహకరించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం మచ్చా మణి అధ్యక్షతన స్థానిక బోడేపూడి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ప్రజల సమస్యలతోపాటు రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించే భవిష్యత్తు పోరాటాలు కోసం ప్రజలు గడపగడపకు సిపిఎం కార్యక్రమాన్ని ఆదరించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు బొంతు సమత, హోరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, గుమ్మా నరసింహారావు, తోట కృష్ణవేణి, షేక్.నాగుల్ పాషా, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 6 (అక్షరంన్యూస్)**

బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర నాయకులు షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా, నూతన సంవత్సర క్యాలెండర్ను తల్లాడ రింగ్ రోడ్ సెంటర్ నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట్ లాల్, మాజీ ఎంపీపీ, దొడ్డ శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, దిరిశాల దాసురావు, బద్దం కోటి రెడ్డి, కోడూరి వీర కృష్ణ, మోదుగు ఆశీర్వాదం, జీవీర్ , పోతురాజు వెంకటయ్య, ఇనుపనూరి వినయ్ కుమార్, ఐలూరి శివారెడ్డి, పాపులు,తదితరులు పాల్గున్నారు.

## మాజీ ఎమ్మెల్యే సండ్రా కు నూతన శుభాకాంక్షలు తెలియజేసిన టిఆర్ఎస్ యువజన నాయకులు ..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 6 (అక్షరంన్యూస్)**

నూతన సంవత్సర సందర్భంగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తల్లాడ మండల యూత్, టిఆర్ఎస్ యువజన నాయకులు సంగసాని శ్రీను, ఎస్ ఎస్ రెడ్డి, గంజాయి శివ, కాంపాటి శశి, పమ్మి కృష్ణారావు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -06(అక్షరం న్యూస్ )**

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్షకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది ఇందులో భాగంగా ముస్తాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహా రాజు తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశం పొందడానికి ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో హాజరు కావాలనుకునే విద్యార్థులు జనవరి 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి ప్రస్తుతం చదువుతున్న సంబంధిత పాఠశాల నుంచి బోనాఫైడ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు 125 చెల్లించాలని, ఓసి విద్యార్థులు 200 రూపాయలు చెల్లించాలని తెలిపారు. అలాగే ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి సంబంధిత వెబ్సైటును సంప్రదించాలని సూచించారు.

## వైరా ప్రజానీకంతో...

# నాకున్న అనుబంధం మరువలేనిది..

### నా వెంటే ఉంటూ .. నా అభివృద్ధికి దోహదపడిన వైరాకు కృతజ్ఞతలు..

### తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ..




**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 6 (అక్షరంన్యూస్)**

వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో నాయుడు'కి అభినందనలు. వెల్లువ.. వైరా ప్రజానీకంతో.. నాకున్న స్నేహ సంబంధం..వెలకట్టలేనిదని.... నా వెంటే ఉంటూ.. ఇంత ఉన్నతికి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ పేర్కొన్నారు వైరా మిత్రమండలి ఆధ్వర్యంలో మిత్ర మండలి అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు అధ్యక్షతన నాయుడు సత్యనారాయణకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. నాయుడు సత్యనారాయణకు వైరాలో అభినందన సభ కార్యక్రమం సందర్భంగా వైరా అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద నుండి డప్పు వాయిద్యాలతో కోలాటాల నడుమ పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికారు.. అంతేకాకుండా నాయుడు సత్యనారాయణ, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కు పెద్ద ఎత్తునస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయుడు, సత్యనారాయణ, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి . మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు.. వైరా అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద నుండి వైరా రింగ్ రోడ్ సెంటర్ వద్దకు వరకు అక్కడినుండి వైరా వాసవి కళ్యాణ మండపం వరకు డప్పు వాయిద్యాలు నడుమ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నాయుడు సత్యనారాయణ, రాందాస్ నాయక్, పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ లు వైరా ప్రజానీకానికి అభివాదం చేశారు.. పార్టీలకతీతంగా వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో వనమా విశ్వేశ్వరరావు నిర్వహించిన ఈ ఆత్మీయ సభకు పలు పార్టీల నుండి ప్రముఖులు హాజరయ్యారు



. ఇంతటి కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేసిన వనమా విశ్వేశ్వరరావును పలువురు అభినందించారు. అనంతరం నాయుడు వరుణ్ కు వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా శాలువా తో సత్కరించారు .ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట నర్సిరెడ్డి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు, వదినేపల్లి చక్రవర్తి కట్ట కృష్ణా ర్జున రావు, ముల్లపాటి సీతారాములు, బొంతు రాంబాబు,కొంటాలపల్లి వెంకట సుబ్బారావు నాయుడు సత్యనారాయణ కుమారుడు నాయుడు వరుణ్, పబ్బతి ప్రవీణ్,వనమా కళ్యాణ్ కృష్ణ, ఎంద్రపూడి శివశంకర్, వైరా మిట్టపల్లి కిరణ్ కుమార్, కొప్పురావూరి శబరినాథ్,, విజయ్ కుమార్, ధారా వెంకటకృష్ణ, గజ్జల కృష్ణమూర్తి బోనాల సాయి నిఖిల్, కటకం శివకృష్ణ, సముద్రాల మురళీకృష్ణ, కొణతాలపల్లివెంకట సుజిత్, మాలే ఉదయ్ తేజ, వనమా కార్తీక్, వేముల కిషోర్, తెల్లాకుల సందీప్, అనుమోలు నాగేశ్వరరావు, రాకేష్, కొల్లా రాంబాబు, బోళ్ల గంగారం, చల్లా వెంకటరమణ, జల్లా అవినాష్, రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ /జనవరి 06 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయం లో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్దిదారులకు అందజేయడం జరిగింది. సోమవారం రోజున ఉమ్మడి మద్నూర్, డో%శీ%గ్లీ మండలాలలో మెరుగైన వైద్యం కోసం చికిత్స అందుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించి వారికి సహకారాలు అందించడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేస్తూ రాష్ట్రంలో మంచి గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా రైతన్నల యొక్క 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసి రైతులకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు. మద్నూర్ మండల కేంద్రంలో ఇంటిగ్రేడ్ విద్యాలయం మంజూరు చేసి విద్య హాబ్ గా ఏర్పడే విధంగా తన వంతు అన్ని రకాలుగా సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ఆర్థిక ధనం మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు కు బాధితులు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. మద్నూర్ మండల కేంద్రం నుండి శబరిమల యాత్రకు బయలు దేరుతున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, మండల పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, సూసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌలవార్ హన్మాండ్లు, రామ్ పటేల్, జావీద్ పటేల్ , గంగాధర్ (తడ్గుర్ ), కుషాల్, గడ్డం లక్ష్మణ్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా - స్థాయి యూత్ ఫెస్టివల్ పోటీలలో క్రాంతి విద్యార్థుల ప్రతిభ...




**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 6 (అక్షరంన్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ తరపున ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన యువజన ఉత్సవాలలో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని, అత్యున్నత ప్రతిభ కనబరిచి వివిధ పోటీలలో బహుమతులు సాధించడం జరిగినది. ఈ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ విభాగంలో వ్యాసరచన పోటీల్లో జాలాది అనూష ప్రథమ , పెట్రాట్రిక్ పోయెమ్ విభాగంలో ఎస్కే నగీన ప్రథమ , రంగోలి పోటీల్లో కే తిరుపతమ్మ ద్వితీయ , పోస్టర్ పెయింటింగ్ విభాగంలో నిఖిలేంద్ర ద్వితీయ మరియు క్విజ్ పోటీల్లో ఎస్ కే రియాజ్, భాగ్యలక్ష్మి, విష్ణు తృతీయ మరియు ఎలక్యూషన్ పోటీల్లో ఈ ప్రవీణ్ తృతీయ బహుమతులు సాధించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు , ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షరం తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా జడ్జి : పాటిల్ వసంత్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.06/ అక్షరం లీగల్ న్యూస్:**

ప్రత్యేక వార్త కథనాలతో అక్షరం తెలుగు దినపత్రిక ప్రజల మన్ననలు పొందుతొందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కోర్టు కార్యాలయంలో అక్షరం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆవిష్కరించారు. ఈ సంధ్భంగా జిల్లా ప్రధాన న్యామూర్తి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు పత్రికలు వారధిగా ఉంటూ...సమాజంలో పేరుకుపోయిన రుగ్మతలను రూపుమాపేందుకు కృషిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ భానుమతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, అక్షరం దినపత్రిక స్టాఫర్ ఎం.డి.ఫహీం, న్యాయవాదులు మెండు రాజమల్లు, యాసా యుగేందర్,ఉప్పుశెట్టి సునీల్, మారపాక రమేష్ తదిరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చారిత్రాత్మకం

### -మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -06(అక్షరం న్యూస్ )**

భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సహాయం అందించేందుకు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు.వారి ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రారంభించిన సందర్భంగా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ రైతులతో కలసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల తో కలసి పాలాభిషేకం నిర్వహించారు టపాసులు పేలుస్తూ, మిఠాయిలు పంపిణీ చేసి, సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ అన్నదాతలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయలు అందించేందుకు నిర్ణయం తీసుకుందన్నారుభారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నాటికి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా అదే రోజు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేయనుందన్నారు.రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డులు మంజూరు కూడా జనవరి 26 నుండి ప్రారంభం అవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ జన్మదిన సందర్భంగా

## పేద పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ




**జ్యోతి నగర్ ఎన్ టి పి స జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రొఫెసర్, డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీ అభ్యర్థి జన్మదిన సందర్భంగా కాలేశ్వరం వెళ్లి ప్రత్యేక అభిషేకం పట్టభద్రుల ఎన్నికల్లోఎమ్మెల్సీ గా గెలవాలని పూజలు నిర్వహించారు. గోదావరిఖనిలో పేద పిల్లలకు బుక్స్, పెన్నులు, పండ్లను పంపిణీ చేశారు. ఆదివారం గోదావరిఖని అమ్మ పరివార ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు గున్నాల శ్రీధర్ గౌడ్ మాట్లాడారు. పేద విద్యార్థులకు చదువులు అందించి వేలాది మందిని ఉన్నత స్థానంలో ఉంచారని కొనియాడారు. ఉన్నతమైన ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవ చేయడానికి ప్రజల్లోకి వస్తున్నారని ఇలాంటి విద్యావంతులను ఎన్నుకునే బాధ్యత విద్యావంతులదన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, గడ్డం మధు, హరీష్, మెండలింగయ్య యాదవ్, జబ్బర్ రాకేష్ రమేష్ శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై భాజపా నాయకుడు రమేశ్ బిధూడీ దవ్యాఖ్యలను ఖండించిన..

### తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ ..



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 6 (అక్షరంన్యూస్)**
కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేష్ బిదూడి ప్రచారంలో వెంటనే క్షమాపణ చెప్పాలని తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రియాంక గాంధీ బుగ్గల్లా తీర్చి దిద్దుతాం అని బిజెపి నేత వ్యాఖ్యానించారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. బిజెపి నాయకులు మహిళలను కించపరడం అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు.

## రఘునాథపల్లిలో బీఆర్ఎస్ నాయకుల నిరసన




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) జనవరి 06:**
రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసినందుకు నిర సనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు సోమవారం పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సర్వీస్ రోడ్డుపై బైఠాయించి అందోళన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు బీఆర్ఎస్ నాయకు లతో మాట్లాడి రాస్తా రోకోను విరమింపజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్చార్జీ వై.కుమార్ గౌడ్, మండల కో-ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, గవ్వాని నాగేశ్వర రావు, కొర్ర రాజేందర్, దుబ్బాక హరీష్, ముక్క పరుశరాములు, జిట్టే వీరస్వామి, ఎండి.గౌస్, గుండె జోసఫ్, బండి కుమార్, సట్ల తిరుపతి, బాల్నే పరుశరాములు, పల్నాటి రాజయ్య, కందుకూరి బాబు, ఉమేష్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గాండ్లతిలకుల సంఘం క్యాలండర్ఆవిష్కరణ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అఖిల గాండ్ల తిలకుల సంఘం రామగుండం నియోజకవర్గం( గోదావరిఖని) నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆదివారం కుల సంఘ సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు. నూతన సంవత్సర క్యాలెండర్ ను కుల సంఘం నాయకులు జక్కం సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు బొల్లం ఉమా శంకర్, గాండ్ల తిలకుల సంఘం, గౌరవ సభ్యులు జక్కం మారుతి , లెక్కల శేఖరయ్య ,పిల్లలమర్రి శ్రీధర్ ,పోతునూరి శ్రీధర్, చంద్ర శ్రీనివాస్, నులిగొండ రాధాకృష్ణ, అని శెట్టి శ్రీనివాస్, రాసబత్తుల నరసయ్య, లెక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం అధ్యక్షుడు బొల్లం ఉమా శంకర్ మాట్లాడుతూ గాండ్ల కుల సంఘ భవనము ను అందరి సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని కోరారు, సీనియర్ నాయకుడు జక్కం మారుతి మాట్లాడుతూ సంఘ భవనానికి విద్యుత్ కనెక్షన్ కోసం అయిన ఖర్చులు చెల్లించి విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

# కార్పొరేషన్ ఏర్పాటును హర్షిస్తూ కొత్వాల ఆధ్వర్యంలో సంబురాలు

### ‣కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ : కొత్వాల
### ‣సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల, ఎమ్మెల్యే కూనంనేని ఫ్లెక్సీకి పాలాభిషేకం



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.06/ అక్షరం న్యూస్:**
ఎన్నో ఏళ్లుగా పాల్వంచ మున్సిపాలిటీకి పాలకవర్గం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటును హర్షిస్తూ సోమవారం కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు జరిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారని కొత్వాల తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, ఎస్.ఎ జలీల్, సాదం రామకృష్ణ, బద్ది కిషోర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, ఎస్.వి ఆర్కే ఆచార్యులు, పైడిపల్లి మహేష్, దేవీలాల్, చింత నాగరాజు, పులి సత్యనారాయణ, భాషాబోయిన అశోక్, దేవా, నగరం ప్రసాద్, ఉపేందర్ నాయక్, కనగాల నారాయణ, శనగ రామచందర్, చాంద్ పాషా, హెచ్. మధు, బాషా, భట్టు వీరు నాయక్, గిరి ప్రసాద్, జెట్టి, సూర్య కిరణ్, మాలోత్ కోటి నాయక్, వడ్లగండి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యలక్ష్మి ఈ బైక్స్ షోరూం ప్రారంభోత్సవం..

### భవిష్యత్తు అంతా ఎలక్ట్రికల్ బైక్ లదే హవా.బీపీ నాయక్





**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 6 (అక్షరంన్యూస్)**
బోనకల్: స్థానిక మండల కేంద్రంలో జగ్గయ్యపేట రోడ్డు వృద్ధాశ్రమం సమీపంలో భాగ్యలక్ష్మి ఈ - బైక్స్ మోటార్స్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్. ముందుగా షోరూం యజమాని తోటపల్లి రమేష్ బాబు వారి కుటుంబ సభ్యులు పూజా, ప్రార్థన కార్యక్రమంతో మొదలుపెట్టి కుటుంబ సభ్యులచే షోరూం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మై డ్రీమ్ బైక్స్ సంస్థ వ్యవస్థాపకులు మురళి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీపీ నాయక్, మురళీ లు మాట్లాడుతూ బోనకల్ మండల ప్రజల సౌకర్యం కోసం ఎలక్ట్రికల్ బైక్స్ అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని తెలియజేశారు. రోజువారీ ఉపయోగం కోసం బైక్ను కొనుగోలు చేయాలని, పెట్రోల్ ఖర్చు లేకుండా ఉండాలనుకునే వారికి మంచి ఎలక్ట్రిక్ బైక్ ఉంది. ఈ బైక్ ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 175 కిలోమీటర్ల రేంజ్ వరకు వెళ్తుంది, భవిష్యత్తు అంతా చార్జింగ్ తో నడిచే విద్యుత్ వాహనాలదే అని అభిప్రాయపడ్డారు.ఈ షోరూం విజయవంతం అవ్వాలని యజమానులకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతోటి వెంకటేశ్వర్లు, పాస్టర్ రాజారత్నం,అవేటి చక్రి, భూక్య శ్రీను, బానోతు రాజు నాయక్, రేఖ, తాతారావు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రానున్న పుష్కరాలనుదృష్టిలో ఉంచుకొని

# పనులు పూర్తిచేయాలి- ప్రభుత్వ విప్ అడ్లూరి





**వెల్గటూర్/జగిత్యాల/అక్షరంన్యూస్:-**
గత ప్రభుత్వ పాలకులు కోటిలింగాల పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయలేదని, గతప్రభుత్వంలో 20కోట్ల రూపాయలతో కాలేశ్వరం లింకు టు నిర్మాణం ద్వారా ఇక్కడ నీటిని సిద్ధిపేటకు తరలించి ఇక్కడి రైతులకు అన్యాయం చేశారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి వార్లను దర్శించుకొని పూజలు నిర్వహించి అనంతరం దేవాదాయ ఇరిగేషన్ రెవెన్యూ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో ప్రభుత్వ విప్ అడ్లూరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి విషయంలో అధికారులు ఇక్కడ నిర్లక్ష్యం వహించారాదని,ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు ఏమి ఉన్న వెంటనే పూర్తి చేయాలని ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని,త్రాగునీటి సదుపాయం మరియు మరుగుదొడ్ల నిర్మాణం, వంటివి పూర్తి చేయాలని,వచ్చే భక్తులకు బట్టలు మార్చుకోవడానికి శాశ్వత షేడ్ నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,మండలానికి సంబంధించిన సాగు నీటికి విషయంలో కూడా రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఒక ప్రాంతంలో ప్రాజెక్టు ను ఏర్పాటు చేస్తే ఆ ప్రాంత అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులను వినియోగించడం జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు వాటిని పట్టించుకోలేదని,గత ప్రభుత్వంలో దాదాపు 20వేల కోట్ల రూపాయలతో కాళేశ్వరం లింక్ 2 నిర్మాణం ద్వారా ఇక్కడి నీటినీ సిద్దిపేటకి తరలించడం జరిగిందని,మెగా కంపెనీ యాజమాన్యానికి మేము ఒక్కటే సూచిస్తున్నామని ఈ ప్రాంతానికి సంబంధించి ప్రతి రూపాయిని ఇక్కడి అభివృద్ధికే వినియోగించాలని,అదే విధంగా ఈ ప్రాంత పారిశుధ్యం విషయంలో కూడా 2 లక్షల 99 వేల రూపాయల నిధులు మంజూరు అయి ఉన్నాయని మరో 3 లక్షల రూపాయల అవసరం ఉందని అధికారులు చెప్పడం జరిగిందని, నా ఏ సి డి పి నిధులనుంది 3 లక్షల రూపాయలను మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీ సుప్రియ, తహశీల్దార్ శేఖర్, ఎంపీఓ శ్రీనివాస్,ఈ ఓ కాంతరెడ్డి,ఇరిగేషన్ డీ ఈ నర్సింగరావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,వెల్గటూర్ మాజీ సర్పంచి మెరుగు మురళి, నాయకులు గుండేటి సందీప్,మెరుగు నరేష్,బందెల ఉదయ్,శ్రీకాంత్ రావు,గొల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి డైరెక్టర్ హెచ్ఆర్ ను ఢిల్లీలో కలిసిన రామగుండం ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఢిల్లీలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఎన్టిపిసి డైరెక్టర హెచ్ఆర్ అనిల్ కుమార్ జాడ్లీ నీ కలిసి పలు వంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే వెంటా ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా ఉన్నారు. డైరెక్టర్ హెచ్ ఆర్ కు ఎమ్మెల్యే వినతిపత్రం సమర్పించారు. పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. 1. కార్మికులు ఫిట్నెస్ వున్నవారిని 65 సంవత్సరాల వరకు కొనసాగించాలి అని కోరడం జరిగినది. కార్మికులకు సూపర్ స్పెషలిటీ హస్పిటల్ సదుపాయం కల్పించాలని కోరడమైనది జరిగింది. ఇంగ్లీష్ మీడియమ్ స్కూల్ కార్పొరేట్ తరహాలో ఉచితముగా నిర్వహించాలని కోరడం జరిగినది. క్రీడల గురించి కార్మికుల పిల్లలకు లోకల్ యువతకు, క్రీడాకారులకు అనువుగా ఉండేవిధముగా అన్ని సదుపాయాల తొ వున్న ఒక ఆధునిక స్టేడియం నిర్మించాలి అని కోరారు. 5. హైటెన్షన్ టవర్ లైన్ (%ు+% ట్రాన్సకో వారివి ) లను పూర్తిగా తొలిగించాలని కోరడమైనది. 6. మెయిన్ రోడ్ కు రెండు వైపులా మిగిలిన సర్వీస్ రోడ్ లను ఎమ్మార్వో ఆఫీస్ వరకు పొడగించి పూర్తి చేయాలనీ కోరడమైనది. మరియు అనేక సమస్య ల మీద చర్చించడం జరిగినది, అతి త్వరగా అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని వారు హామీ ఇచ్చారని ఆసిఫా తెలిపారు.

# రూ. 2 కోట్ల గంజాయి, డ్రగ్స్ కాల్చివేత..

**831 కేజీల గంజాయి,11 గ్రాముల ఎండిఎంఎ దాహనం..**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం, మధిర, నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 91 కేసుల్లో పట్టుబడిన 831 కేజీల గంజాయి, 11గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను గోపాల్ పేట్ గ్రామం, తల్లేడ మండలంలో ప్రభుత్వ అమోదిత ఏ డబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటేడ్‌లో సోమవారం కాల్చివేశారు.డిస్పోజల్ అధికారి ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు రూ. 2 కోట్ల విలువ చేసే గంజాయి, డ్రగ్స్‌ను దాహనం చేశారు.

డ్రగ్స్‌ను కాల్చివేసిన అధికారుల్లో డిప్యూటి కమిషనర్ జి . జనార్ధన్‌రెడ్డి అసిస్టేంట్ కమిషనర్ జి .గణేష్, డీసీఈఓ నాగేందర్‌రెడ్డి,ఎస్‌హెచ్‌ఓలు పాల్గన్నారు.గంజాయి, డ్రగ్స్‌ను కాల్చివేసిన ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందిచారు.

# నూతన ఎన్టిపిసి రామగుండం జనరల్ మేనేజర్ కలిసిన గుర్తింపు యూనియన్ నేతలు



జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి రామగుండం హెడ్ ఆఫ్ ది ప్రాజెక్ట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన చందన్ కుమార్ సమంతను సోమవారం ఆయన కార్యాలయంలో గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టి యు సి అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ నేతలు కలుసుకున్నారు. వారు తమకు తాము పరిచయం చేసుకున్నారు. శాలువాలతో హెడ్ ఆఫ్ ది ప్రాజెక్టును సత్కరించారు. అనంతరం పలు పెండింగ్ అంశాలపై చర్చించారు. కొత్తగా వచ్చిన ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఈజిఎంహెచ్ఆర్ విజయ్ కుమార్ గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య రాజేశ్వరరావు బండారి కనకయ్య సందినేని గోపాలరావు కొలను వెంకటరెడ్డి రమేష్ కిషోర్ బానేశ్వర్ కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్...**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరంన్యూస్)

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.

సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరిషా తాను నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లోడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్సా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆంగ్లంలో సంభాషించేలా తయారు చేయాలి.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహిస్తూ స్పోకెన్ ఇంగ్లీష శిక్షణ అందించాలి..
- కొణిజెర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 6 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి అనర్గళంగా ఆంగ్లంలో సంభాషించేలా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి కొణిజెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వి కెన్ లెర్న్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి వి కెన్ లెర్న్ కార్యక్రమాన్ని జిల్లాలో ముందస్తుగా 16 పాఠశాలల్లో ప్రారంభించి, తరువాత మరో 18 పాఠశాలలకు విస్తరించడం జరిగిందని, మొత్తం 61 మంది హైస్కూల్ టీచర్స్ కు ఒక రోజు వర్క్ షాప్ లో అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రోజువారి జీవితంలో మాట్లాడే విధంగా పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాలలను సందర్శించే సమయంలో ఇంగ్లీషులో పరిజ్ఞానం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు మాట్లాడేందుకు భయపడటం, సిగ్గు పడటం గమనించానని, దీనిని తొలగించేలా మనం పని చేయాలని అన్నారు. తరగతి గదిలో బ్యాక్ బెంచ్ లో కూర్చున్న విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని, దానికి తగిన విధంగా లివి కెన్ లెర్న్‌లి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్ తరగతి గదులలో పిల్లలను అధికంగా భాగస్వామ్యం చేయాలని, వివిధ రకాల సందర్భాలను వారికి తెలియజేస్తూ పిల్లలతో అధికంగా మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. రోజువారి జీవితంలో జరిగే అంశాలను ఆంగ్లంలో తెలిపే విధంగా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్లం తెలిస్తే పోటీ ప్రపంచంలో ఇతరులతో కమ్యూనికేట్ చేయడం చాలా సులభం అవుతుందని అన్నారు. మనం చేపట్టే కార్యక్రమం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్వ్యూలలో చాలా ఉపయోగపడుతుందని, తక్కువ సమయంలో మన గురించి ఇతరులకు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వీలుగా ఉపాధ్యాయులకు ఒక రోజు వర్క్ షాప్ ద్వారా శిక్షణ అందించడం జరిగిందని, ఇందులో ఉత్సాహంగా ఉపాధ్యాయులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్క్ షాప్ లో తెలుసుకున్న అంశాల గురించి ఫీడ్ బ్యాక్ అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించేందుకు వర్క్ షాప్ లో తెలిపిన పద్ధతులను ఉపయోగించాలని, విద్యార్థుల్లో విశ్వాసం పెంచి ధైర్యంగా ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, ఏ.ఎం.ఓ. రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి అబ్రహం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, వి.కే.ఎన్ లెర్న్ వర్క్ షాప్ చీఫ్ మెంటర్స్ ఆస్ర , పవిత్ర దీక్షిత్ , ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ జే. జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పూటకో మాట చెబుతూ రైతులను దగా చేస్తున్న రేవంత్ సర్కార్....

- **ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సహాయం అందించాలి...**
- **పగడాల సతీష్ రెడ్డి...**



భద్రద్రి కొత్తగూడెం, పినపాక, జనవరి06(అక్షరంన్యూస్): ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా కింద ఎకరాకి పెట్టుబడి సహాయం 15 వేల రూపాయలు ఇవ్వాల్సిందేనని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం ఇ. బయ్యారం అడ్డరోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఆచరణ సాధ్యం కానీ అనేక వాగ్దానాలు చేసి మాటలతో మభ్య పెట్టి అధికారం చేయి జిక్కించుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రైతు భరోసా విషయంలో పూటకో మాట మాట్లాడుతూ రైతులను దగా చేస్తున్న రేవంత్ సర్కార్ కు ఏ ఎన్నికలు వచ్చినా బుద్ధి చెప్పడానికి ప్రజలు రెడీగా ఉన్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సహాయం అందించాల్సిందేనని అన్నారు . ఈ కార్యక్రమంలో గుమ్మడి గాంధీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోనుగోటి భద్రయ్య ,కోలేటి భవాని శంకర్ , దాట్ల వాసు బాబు ,వెంకటరెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి, కామేశ్వరరావు ,జహంగీర్ నాసర్ రెడ్డి ,సత్యనారాయణ, లు పాల్గొన్నారు.

# గిరిజన ఎమ్మెల్యేని అవహేళన చేస్తూ పోస్టులు పెట్టిన అచ్చా నవీన్ పై మండిపడ్డ ఆదివాసి సంఘాలు ....



భద్రాద్రికొత్తగూడెం, పినపాక, జనవరి06(అక్షరంన్యూస్ ):పినపాక మండలం,గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షు కొమరం శ్రీను మాట్లాడుచూ గోపాలరావు పేట గ్రామానికి చెందిన అచ్చా నవీన్ అనే ఓ గిరిజనేతరుడు మా ఆదివాసీ ముద్దు బిడ్డ, అభివృద్ధి ప్రదాత,పినపాక నియోజక వర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పై ఓ గిరిజనేతరుడు సోషల్ మీడియాలో ఇష్టాను సారంగ కించపరుస్తూ అవహేళన చేస్తున్నాడు. ఆ వ్యక్తిపై ఆదివాసి గిరిజన సంఘంగా తీవ్రంగా ముక్తఖంట్టంతో ఖండిస్తుంన్నాము. ఆదివాసిలుగా మేము దీనిని వెతిరేకిస్తూ త్వరలో అఛ్చానవీన్ పై చర్యలు తీసుకొనేవరకు ఆ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము.

# బీజేఎంసీలో 100 శాతం చెత్త సేకరణకు చొరవ : కమిషనర్ శరత్చంద్ర

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 06/ అక్షరం న్యూస్:



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తామని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు.సోమవారం కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ సన్ సిటీ, 8 వ డివిజన్ వ్యాలీ వ్యూ నగర్ కాలనీలో చెత్త సేకరణను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ శరత్చంద్ర హాజరై చెత్త సేకరణను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో 100 శాతం చెత్తను సేకరించడం జరుగుతుందని అన్నారు. చెత్త సేకరణకు ప్రజలు సహకరిస్తే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవాన్లు లక్ష్మీనారాయణ, సురేష్, జగన్మోహన్, యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మొదటి సమావేశం

**పలు అభివృద్ధి పనులపై తీర్మానం**



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 06/ అక్షరం న్యూస్: నార్సింగి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ మార్కెట్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తుందని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, వైస్ చైర్మన్ క్యాతం దశరథ్ యాదవ్ లు అన్నారు. సోమవారం నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మొదటి సమావేశాన్ని కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా మార్కెట్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అందులో భాగంగా మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్న రెండెకరాల మార్కెట్ స్థలాన్ని తిరిగి తీసుకొని అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించారు. దీంతోపాటు మార్కెట్లో ఉన్న క్యాటిల్ షెడ్లకు రెంట్ ఫిక్స్ చేయడం, ఆఫీస్ బిల్డింగ్, యార్డులో రెండు మంచినీటి కనెక్షన్లను తీసుకోవడం, మార్కెట్ యార్డులో టాయిలెట్లను నిర్మించడానికి ఏకగ్రీవంగా నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కెట్ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి అన్ని విధాల చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్లు లక్ష్మీ శ్రీ , తలారి ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా ను డిమాండ్ చేస్తూ రాస్తారోకో

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 06, అక్షరం న్యూస్.

రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇవ్వాలంటూటి.ఆర్.ఎస్. నాయకులు సోమవారం రోజు పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు.మాజీ ఎం.పీ.పీ బాలాజీ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎం.పి.పి. బాలాజీ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామి ను నిలబెట్టుకొని రైతు భరోసా కింద 15,000 చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లిపాడు కార్తీక్ పాఠశాలలో రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన ..

- టూ వీలర్ పై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించాలి...
- కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ఉపయోగించాలి..
- అని అవగాహన కల్పిస్తున్న..వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 6 (అక్షరంన్యూస్)

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా... రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ వరప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం వైరా మండల పరిధిలోని పల్లిపాడు కార్తిక్ పాఠశాలలో రోడ్డు భద్రతపై విద్యార్థులతో మాట్లాడుతూ.. రోడ్డు పైన వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా మూల మలుపులు,క్రాస్ రోడ్డులు వద్ద , ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేసేటప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున.. ఆయా సంధర్భాల బట్టి వేగం తగ్గించుకొనుట,హార్న్ మోగించడం, అవసరమైతే ఒక్క క్షణం ఆగటం తప్పనిసరిగా అని ఉదాహరణల సహితంగా గతంలో పరిసర ప్రాంతాలలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్, సీటు బెల్ట్ రక్షిస్తుందని తప్పనిసరిగా ధరించాలని సూచిస్తూ ...హెల్మెట్ మీద..ముందు, వెనుక వైపున .. "నన్ను ధరించు - నిన్ను రక్షిస్తా" అనే నినాదాన్ని రేడియం స్టికర్స్ తో అంటించి..ద్విచక్ర వాహన డ్రైవర్స్ హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు..కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని తెలియ జేశారు..సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, మద్యం మత్తులో, నిద్ర మత్తులో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వివరించారు.. అదేవిధంగా..18 సంవత్సరాల లోపు పిల్లలు (మైనర్లకు) వాహనాలు నడుపుట చట్టరీత్యా నేరం శిక్షార్హులు అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, రవాణా శాఖ సిబ్బంది. స్కూల్ నిర్వాహకులు. తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- 50శాతంకూడా పూర్తిగానిరైతు రుణమా ఫీ
- 15000 రైతు భరోసా ఇవ్వకుంటే గ్రామా లలో కాంగ్రెస్ నాయకులను నిలదీయండి
- సన్నాలకే కాదు దొడ్డువరికి కూడా 500 బోనస్ ఇవ్వాలి
- రేవంత్ రెడ్డి భారత దేశంలోనే మొదటి మోసపూరిత ముఖ్యమంత్రి
- మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున నిరసన
- భారీగా తరలివచ్చిన రైతులు బీఆర్ఎస్ శ్రేణులు




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 6/అక్షరంన్యూస్: ఆరుగ్యారంటీలు 420 హా మీలు మోసపూరిత వాగ్దానాలు అబద్ధపు ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలంగా ప్రజలకు ఒరగబెట్టిందే మీలేదని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ విమర్శించారు సోమవారం ఎల్లా రెడ్డి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యా లయం ఎదుట రైతుభరోసాపై మాటమార్చి న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరస న కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమా నికి బీఆర్ఎస్ శ్రేణులు వివిధగ్రామాల నుం డి భారీ సంఖ్యలో రైతులు తరలివచ్చారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రావడానికి ప్రజలకు అడ్డగోలుగా చేతకాని హామీలు ఇచ్చితీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను రైతులను మోసంచేస్తూ నిండా ముంచిందనివిమర్శించారుఎన్నికల కు ముందు రైతులకుఎకరాకు7500చొప్పు న ఏడాదికి 15000 రైతు భరోసా ఇస్తామ ని ఎలాంటి షరతులులేకుండా ప్రతి రైతుకు రెండులక్షల రుణమాఫీ చేస్తామని వరి ధా న్యానికి 500బోనస్ ఇస్తామని చెప్పిన కాం గ్రెస్ పార్టీతీరా అధికారంలోకి వచ్చాక రైతు భరోసా 12000 మాత్రమే చెల్లిస్తామని ప్రక టించడం రైతులను మోసం చేయడమేనని అన్నారు భూమి లేని కౌలు రైతులకుకూడా 12 వేల రూపాయల ఆర్థికసహాయం చేస్తా నని మాయ మాటలు చెప్పి ఇప్పటివరకు దాని జాడ లేదని ఎద్దేవా చేశారు రైతులకు ఇప్పటి వరకు 50 శాతం కూడారుణమాఫీ జరగలేదనిపూర్తి రుణమాఫీజరిగిందని ప్రగ ల్భాలు పలికే కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు తెలంగాణ రైతులను ప్రజలను కేవలం మాయమాటల తో మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నా రని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు రేవంత్ రెడ్డి భారతదేశంలోనే మొదటి మోసపూరి త అత్యధిక నేర చరిత్ర కలిగిన ముఖ్యమం త్రిగా గుర్తింపు పొందారని అన్నారు ఎన్నిక ల సమయంలో కేసీఆర్ ను విమర్శిస్తూ రే వంత్ రెడ్డి మాట్లాడిన మాటలు పూర్తిగా రేవంత్ రెడ్డికే వర్తిస్తాయని తెలిపారు ఇప్ప టికైనా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు రైతు లకు చేసిన వాగ్దానాలు ఇచ్చిన హామీలన్నీ అబద్ధమేనని తమచేతకానితనాన్ని ఒప్పు కుంటూ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ పార్టీ అధి కారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఎల్లప్పు డు ప్రజలపక్షమేనని కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యా రంటీ హామీలను అమలుచేసేవరకు కాంగ్రె స్ పార్టీని వెంటాడుతూ ఉంటామని హెచ్చ రించారు నెరవేర్చలేనిహామీలను మోస పూరిత వాగ్దానాలను చేసి ప్రజలను మభ్య పెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో తిరగనీయకుం డా అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చా రుఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ క పిల్ రెడ్డి శ్రీనివాస్ నాయక్ నాగిరెడ్డి పేట లింగంపేట్ ఎల్లారెడ్డి మండలాల నాయకు లు నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి మనోహ ర్ రెడ్డి ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఎగుల న ర్సింలు శ్రవణ్ కుమార్ సత్యంనాగం సురేం దర్ మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు గాదె సత్తయ్య అబ్దుల్ వహాబ్ సల్ల వెంక టేశంనాగం రాజయ్య పేశెట్టి రవీందర్ ఎరు కల సాయిలు బట్టికాడి రవీందర్ గౌడ్ అర వింద్ గౌడ్ మల్లేష్ ఈశ్వర్ గౌడ్ కురుమ గం గారాం తదితరులు బారాస కార్యకర్తలు రై తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## చిత్రపురి కాలనీ అక్రమాలను వెలికి తీయాలి

**అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి**



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 06/ అక్షరం న్యూస్:

మణికొండ చిత్రపురి కాలనీలో అక్రమాలను వెలికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరిగిన కుంభకోణాలలో చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీ కుంభకోణం పెద్దదని ఆయన వ్యాఖ్యానించారు. సోమవారం బషీర్బాగ్ లో జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి దిడ్డి సుధాకర్ అధ్యక్షత వహించగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ బాలరాజు, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నర్సింహారావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చరణ్, కౌశిక్ యాదవ్, నరసయ్య, సీనియర్ రాజకీయ నాయకులు దేశ్ పాండేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. చిత్రపురి బాధితులకు తాము అండగా ఉంటామని అన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని అన్నారు. చిత్రపురి కాలనీ కుంభకోణాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని కుంభకోణానికి పాల్పడ్డ సొసైటీ సభ్యులపై చర్యలు తీసుకునేలా చూస్తామని అన్నారు. అంతే కాకుండా సమావేశంలో పలు తీర్మానాలను చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ జీఓ మాజీ నాయకులు శ్యాంరావ్, చిత్రపురి ఉద్యమకారులు కస్తూరి శ్రీనివాస్, సామాజిక ఉద్యమకారులు భద్ర, సీఐటీయూ జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్ నాయకులు సంకూరి రవీందర్, రమావేణి, రాజు, సినీ దర్శకులు కాట్రగడ్డ రవితేజ, మద్దినేని రమేష్, బాధితులు నిర్మల, పద్మావతి, ఆప్ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరంఘర్ నూతన ఫ్లై వరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ నామకరణం చేయాలి : బొక్క బాల్ రెడ్డి

**బిజెపి నాయకుల అరెస్టు పట్ల మండిపడ్డ డాక్టర్ ప్రేమ్ రాజ్**



రంగారెడ్డి/ రాజేంద్ర నగర్/ గండిపేట్/ జనవరి 06/ అక్షరం న్యూస్:

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నూతన ఫ్లైఓవర్కు సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరును నామకరణం చేయాలని ఓ పక్క బిజెపి కోరుతుంటే మరొకక్క ప్రభుత్వం ఎంఐఎం చేతిలో కీలుబొమ్మలా మారిందని డాక్టర్ ప్రేమ్ రాజ్ అన్నారు. పోలీసులు బిజెపి నాయకులను అరెస్టు చేసి షాపూర్ పోలీసు స్టేషన్కు తరలించడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం చేతిలో కీలుబొమ్మల మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంఐఎం ఎజెండాను అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫ్లైఓవర్ పరిసరాలలో ఎంఐఎం ఫ్లెక్సీలు, జండాలతో అలంకరించడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల వద్ద ఎంఐఎం పెత్తనం ఏంటని ప్రశ్నించారు. ప్రజాక్షేత్రంలో ఈ విషయంపై పోరాడుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ భూపాల్ గౌడ్, ఎన్.మల్లారెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, బుక్క గోపాల్, మొండ్రా కొమరయ్య, మల్లేష్ యాదవ్, మెండే నాగేష్, చంద్రయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సుదర్శన్ రావుకి ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 6/ అక్షరం న్యూస్ : అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి వి వి సుదర్శన్ రావు జయ భారతి దంపతులను లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు మాట్లాడుతూ సుదర్శన్ రావు నేతృత్వంలో ఆంజనేయస్వామి ఆలయం అభివృద్ధి కావాలని కాంక్షించారు. ఏజెన్సీలో ఎంతోకాలంగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలందిస్తున్న డాక్టర్ సుదర్శన్ రావు వైద్య వృత్తి తో పాటు అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని గుర్తు చేశారు. డాక్టర్ జి వి సుదర్శన్రావు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కూడా అనేక రకాల సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రామలింగేశ్వర రావు అన్నారు. సామాజిక ఆధ్యాత్మిక రంగంలో సుదర్శన రావు చేసిన సేవలకు ప్రభుత్వం గుర్తించి ఆలయ కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పజెప్పడం అభినందనీయమని భవిష్యత్తులో సుదర్శన్ మరెన్నో పదవులను అలంకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎం బి సూర్యనారాయణ సీతారాం రెడ్డి పర్యావరణ ప్రేమికులు గొల్ల భూపతి రావు గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమా శంకర్ నాయుడు లైన్స్ సభ్యులు గాదే మాధవరెడ్డి పరిమి సోమశేఖర్ అనుభోజు నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చూస్తా : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 06/ అక్షరం న్యూస్: పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ లు అందేలా చూస్తున్నామని వివరించారు. సోమవారం బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ కు చెందిన అనంతరాములుకు రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడంతో ఆ చెక్కును లబ్ధిదారునికి కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే అందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్లు అందేందుకు చొరవ చూపుతానని అన్నారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వివరించారు.

## బీసీలను మోసం చేసేందుకే బీసీ డిక్లరేషన్

**రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ**



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 06/ అక్షరం న్యూస్:

ఎన్నికల సమయంలో బీసీలను మోసం చేసేలా బిసి డిక్లరేషన్ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ పేరుతో ప్రజలను మోసగించిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మాటకారి తనంతో ప్రజలను మోసగించారని అన్నారు. బిసి ప్రజలను తన బుట్టలో వేసుకొని అధికారంలోకి వచ్చాక వారికి ఇచ్చిన హామీని మరిచారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కామారెడ్డి బిసి డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షులు చిక్కిరి భిక్షపతి యాదవ్, ఉపాధ్యక్షులు దండోటికర్ నాగేష్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మ : తోకల శ్రీనివాస్ రెడ్డి ధ్వజం



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 06/ అక్షరం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి తొత్తులా వ్యవహరిస్తుందని రాజేంద్రనగర్ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ముతో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభానికి ఎంఐఎం పార్టీ హడావిడి ఏంటని ఆయన ప్రశ్నించారు. సోమవారం బిజెపి పార్టీ సమావేశాన్ని శంషాబాద్ ఎలైట్ హోటల్లో నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నూతన ఫ్లైఓవర్ ప్రారంభానికి తనకు ఆహ్వానం ఉందని అన్నారు. అయితే ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారిన కాంగ్రెస్ పాలకులు బిజెపిని అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఎంఐఎం పార్టీ ఫ్లైఓవర్ ప్రారంభ కార్యక్రమంలో ఫ్లెక్సీలు, తోరణాలు ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. ప్రజల ధనంతో ఏర్పాటు చేసిన ఫ్లైఓవర్ వద్ద ఎంఐఎం ఫ్లెక్సీలు ఎలా ఏర్పాటు చేస్తారని మండిపడ్డారు. బిజెపిని అక్రమ అరెస్టులతో అడ్డుకోవడం ఎవరి తరం కాదని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కేంద్రమంత్రి చొరవతో డబుల్ లైన్ రోడ్డు విస్తరణ

- రోడ్ల విస్తరణకు మండలానికి రూ.25 కోట్లు
- సి ఆర్ ఎఫ్ నిధుల నుంచి గతంలో మంజూరు
- బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 06(అక్షరం న్యూస్):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో డబుల్ లైన్ రోడ్డు విస్తరణ పనులకు సెంట్రల్ రోడ్డు ఫండ్ (సి ఆర్ ఎఫ్) నిధుల నుంచి గతంలో కేంద్రమంత్రి బండి సంజయ్ రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు బిజెపి మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ తెలిపారు. కొత్తకొండ గ్రామంలో సోమవారం నిర్వహించే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన బిజెపి కార్యకర్తలను పోలీస్ అధికారులు అడ్డుకోవడంతో బిజెపి నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ..కొత్తకొండ నుండి అంతకపేట్ వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసి మద్దతు ఇచ్చారని, అందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధికి కేంద్రమంత్రి బండి సంజయ్ నిధులు కేటాయిస్తున్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య, శ్రీ రామోజీ శ్రీనివాస్, మేకల రాజు, పిల్లి రవీందర్, పొడపర్తి రమేష్, కంకల సదానందం, రాజు, కుమారస్వామి, అఖిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటనిలబెట్టుకున్న మాజీ మున్సి పల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

**పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్ వాటర్ బా టిల్ నోట్ బుక్స్ వితరణ**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 6/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మండలం తిమ్మా పూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల కు గ్రామస్తుల ఆహ్వానం మేరకు రెండు వా రాల క్రితం మాజీ మున్సిపల్ చైర్మన్ కుడు మల సత్యనారాయణ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో చదువు కునే విద్యార్థులకు తమవంతు సహాయం గా సహకారాన్ని అందిస్తానని మాట ఇచ్చా రు ఇచ్చిన మాటప్రకారంసోమవారంతిమ్మా పూర్ పాఠశాలకు వెళ్లి పాఠశాలలో చదివే 33 మంది విద్యార్థులందరికీ బ్యాగ్స్ వాట ర్ బాటిల్స్ నోట్ బుక్స్ లను అందజేశారు

ఈ సంద్భంగాఆయనమాట్లాడుతూ విద్యా ర్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకుఎది గి పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తేవా లని సూచించారు అనంతరం గ్రామస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయులుఅనిల్ మా జీ మున్సిపల్ చైర్మన్ తో పాటు నాయకు లందరినీ శాలువాతో సన్మానించారు మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ లు వెంకట్రామిరెడ్డి కృష్ణా గౌడ్ మాజీ జడ్పీ టీసీ సామెల్ మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు బిక్కనూర్ సంజీవ్ రెడ్డి తిమ్మా పూర్ మాజీ సర్పంచ్ మామిడి రవీందర్ గ్రామ అధ్యక్షుడు అందోల్ నర్సింలు తిమ్మా రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరు లు గ్రామస్తులు పాల్గొన్నారు

## పలు సీసీ డ్రైనేజి లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**3,9,11వ వార్డుల్లో పలు డ్రైనేజిలకు శంకుస్థాపన చేసిన**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి /కరీంనగర్, జనవరి 06( అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని పలు వార్డులోని డ్రైనేజి లకు సోమవారం రోజున చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. 3 వ వార్డులో అయిదు లక్షల అంచనా వ్యయం తో నిర్మించే డ్రైనేజి కి, 9 వ వార్డులో అయిదు లక్షల రూపాయలు తో నిర్మించే డ్రైనేజీ కి, 11 వ వార్డులో 5 లక్షల రూపాయలు తో నిర్మించే డ్రైనేజీ కి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక 3వ, 9వ, 11వ వార్డు కౌన్సిలర్ లు మహేషుని సంధ్య -మల్లేశం, కొత్తూరి మహేష్, పెరుమాండ్ల మానస -గంగయ్య, మార్కెట్టీ కమిటీ చైర్మన్సీ కొత్తూరి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గుర్రం భూమారెడ్డి, వల్లాల కృష్ణహరి, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,కాంగ్రెస్ నాయకులు పురం రాజేషం, సంబోజి సునీల్, కల్యాణపు శ్రీనివాస్,

## రవాణా శాఖ, యూనిట్ కార్యాలయం, భద్రాచలంలో ... జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు

**రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 6 /అక్షరం న్యూస్ : యూనిట్ కార్యాలయం, భద్రాచలంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ సంగం. వెంకట పుల్లయ్య ఈ రోజు కార్యాలయంనకు వచ్చిన లెర్నర్స్ లైసెన్స్ , డ్రైవింగ్ లైసెన్స్,వాహనాలు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తు దారులకు , ట్రాన్స్పోర్ట్ వాహనాల ఫిట్నెస్ కొరకు వచ్చిన డ్రైవర్స్ కు, రోడ్డు పైన వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా మూల మలుపులు,క్రాస్ రోడ్డులు వద్ద , ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేసేటప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున.. ఆయా సంధర్భాల బట్టి వేగం తగ్గించుకొనుట,హార్న్ మోగించడం, అవసరమైతే ఒక్క క్షణం ఆగటం తప్పనిసరిగా అని ఉదాహరణల సహితంగా గతంలో పరిసర ప్రాంతాలలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్, సీటు బెల్ట్ రక్షిస్తుందని తప్పనిసరిగా ధరించాలని సూచిస్తూ హెల్మెట్ మీద..ముందు, వెనుక వైపున . నన్ను ధరించు – నిన్ను రక్షిస్తా అనే నినాదాన్ని రేడియం స్టికర్స్ తో అంటించి..ద్విచక్ర వాహన డ్రైవర్స్ హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు..కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని తెలియ జేశారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, మద్యం మత్తులో, నిద్ర మత్తులో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వివరించారు.అదేవిధంగా. 18 సంవత్సరాల లోపు పిల్లలు (మైనర్లకు) వాహనాలు నడుపుట చట్టరీత్యా నేరం శిక్షహార్హులు.

# ముక్కోటి ఏర్పాట్లు ఏడో తేదీ నాటికి పూర్తి కావాలి

**కలెక్టర్ జితేష్ వి పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 6 /అక్షరం న్యూస్ : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురుచుకొని జరుగుతున్న ఏర్పాట్లు ఏడో తేదీ నాటికి పూర్తి కావాలని భక్తులు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్లో ముక్కోటి ఏర్పాట్లపై జరుగుతున్న పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి వి ఐ పి లకు వీఐపీలకు వేరువేరుగా భారీ కేడ్లతోపాటు పాటు వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని. భక్తులు ఇబ్బందులు పడకుండా శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులు పడవేసే వ్యర్థ పదార్థాలు ఎక్కడపడితే అక్కడే పడి వేయకుండా డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణం మొత్తం శుభ్రంగా ఉండేలా చూడాలని, ఘాటులో మరియు సారపాక నుండి భద్రాచలం పార్కింగ్ ప్రదేశాల వరకు విద్యుత్ కాంతులతో వెదజల్లాలని, దేవస్థానములో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు తొక్కిసలాట జరగకుండా పోలీసు దేవస్థానం సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా చూడాలని, మంచినీటి సౌకర్యం కొరకు 20 ప్రదేశాలలో ఏర్పాటులు చేయాలని, నాలుగు వాటర్ ట్యాంకర్లు ఎప్పటికప్పుడు గస్తీ తిరుగుతూ ఉండాలని, అధికారులు, పోలీస్ సిబ్బంది వారి బంధువులకు ఫ్యామిలీలకు స్వామివారి దర్శనానికి ప్రాముఖ్యత ఇవ్వకుండా భక్తులకు మాత్రమే దర్శనం చేసుకునేలా చూడాలని, ప్రస్తుతం నిర్మిస్తున్న 138 టాయిలెట్లతోపాటు మొబైల్ టాయిలెట్లు ఎక్స్ట్రా తెప్పించాలని, 8, 9,10, తేదీలలో మెయిన్ ఫెస్టివల్ గా పరిగణిస్తున్నందున ఏడో తేదీ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని ఆయన అధికారులకు ఆదేశించారు.

ముఖ్యంగా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందేలా ప్రత్యేక వైద్య కేంద్రాలతో పాటు అంబులెన్స్ కూడా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. 9, 10 తేదీలలో మద్యం మాంసం దుకాణాలు పూర్తిగా బంద్ చేయించాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రోడ్లకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా రివర్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహిస్తున్నందున దానిలో భాగంగా ఐటీడీఏ ద్వారా ఏర్పాట్లు చేసే కల్చరల్ ప్రోగ్రామ్స్ తెప్పోత్సవానికి ముందు ఆ తర్వాత నిర్వహించేలా చూడాలని, దాంతోపాటు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన కళాఖండాలు, గిరిజన వంటకాలు, కరక్కాయ పొడి తో టీ తయారు చేయడం, ఔషధ గుణాలకు సంబంధించిన ఆహార పదార్థాల అమ్మకాల కొరకు ఏర్పాటుచేసిన స్టాల్స్ పర్యాటకులు సందర్శించి కొనుగోలు చేసేలా చూడాలని, దీని ద్వారా గిరిజనులకు ఉపాధి దొరికే అవకాశం ఉందని అన్నారు. భక్తుల కొరకు ఏర్పాట్లు చేస్తున్న తాత్కాలిక విడిది వీడిది గృహాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వచ్చే భక్తులు ఈ గృహాలలో బస చేసి కిన్నెరసాని, బొజ్జిగుప్ప, బెండలపాడు, ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం జరుగు ప్రదేశాలు, మిథిలా స్టేడియంలోని స్వామివారి పూజా కార్యక్రమాలు, తెప్పోత్సవం జరుగు ప్రదేశాలు, పార్కింగ్ ప్రదేశాలు, తాత్కాలిక విడిది గృహాలు, సెల్ఫీ పాయింట్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటేశ్వర్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట రాబందు రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్ అంటేనే మోసం దగా నయవంచన
- బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు
- నిర్బంధాలతో పాలనను కొనసాగించలేవు
- నిరసన తెలిపే హక్కును కాలరాయడం దుర్మార్గం సిగ్గుచేటు రేవంత్ రెడ్డి.
- ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం



జోగులంబ గద్వాల్/అయిజ మండలం/ జనవరి06/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తక్షణమే ఇచ్చిన రైతు భరోసా హామీ 15000/- లలో 3000 వేలు కోత విధించడం ప్రజలను మోసం చేయడమే. ఈ సందర్భంగా నిరసన తెలుపుతూ ఉంటే రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసులతో నిర్బంధించి ఐజ పోలీస్ స్టేషన్ కు తరలించడం నీచమైన చర్య. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ ఆనాడు రైతుబంధు కింద కేసీఆర్ 10,000 ఇస్తే రేవంత్ రెడ్డి బిచ్చమన్నారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నది ఇస్తున్నది ఏమిటి?

### నువ్వు పెంచిన 2000 వేలు ఏమిటి? ముష్టి వేస్తున్నావా?

తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే వెంటనే వస్తానని వరంగల్ సభలో రాహుల్ గాంధీ అన్నారు..మరి ఇప్పుడు తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉంటే రాహుల్ గాంధీ ఎక్కడ దాక్కున్నారు ? రాహుల్ గాంధీ కి వచ్చే దమ్ముందా..? వరంగల్ కు వస్తారా? తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు సంక్షేమ పథకాలు అమలు చేసి కేసీఆర్ రైతుబంధు నిలిస్తే. హామీలకు కోత పెడుతూ రేవంత్ రెడ్డి రాబందుగా మారారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం దగా నయవంచన అని మరోసారి రుజువైంది. రైతు భరోసా ఎకరానికి 15000 ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి 12 వేలకు కుదించడం అంటే రైతులను నిట్టనిలుగా ముంచడమే అని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాట్టిందికే రైతు భరోసా పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసిందని మండిపడ్డారు. ఈ ద్రోహన్నీ రైతులు క్షమించబోరని హెచ్చరించారు. రైతు భరోసా పై మాట మార్చినందుకు కాంగ్రెస్ నాయకులు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులడు మత్తాలి,నాయకులు నేష వెంకటేష్, రంగస్వామి,మంగలి రవి, మాధవ్ మరియు రైతులు సలీమ్,సైమన్, షఢిక్, శివ మరియు రైతులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి


**ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 6 /అక్షరం న్యూస్ : వాజేడు మండల నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈజి ఎం.ఎం ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా తేదీ. 07.01.2025బిన పి.ఎస్.ఆర్ గార్డెన్స్ సోమలగడ్డ క్రాస్ రోడ్ చల్వాయి గోవిందరావుపేట మండలం ములుగు జిల్లా నందు అర్హత ఆసక్తి గల యువతకు వివిధ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారని ఈ యొక్క మెగా జాబ్ మేళా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభోత్సవం చేసి జిల్లాలో గల నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి నుండి పీజీ వరకు ఉత్తీర్ణత అయిన వారికి వివిధ 50 ప్రైవేటు కంపెనీల నందు నేరుగా ఉద్యోగాలు కల్పిస్తూ మరియు 30 రోజులు శిక్షణ ఇస్తూ అనంతరం ఉద్యోగ అవకాశం కల్పించే సంస్థలు ములుగు మెగా జాబ్ మేళాకు హాజరై వివిధ సెక్టార్లు అనగా ఐటీ సెక్టర్, నెట్వర్క్ ఇంజనీర్, బ్యాంకింగ్ సెక్టార్ , ఫార్మసీ మెకానికల్ ఇంజనీర్, నెట్వర్క్ ఇంజనీర్, క్వాలిటీ ఇంజనీర్, క్వాలిటీ మెకానికల్ ఇంజనీర్, అసెంబ్లీ ఆపరేటర్ ఎం.ఐ.ఎస్. ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్ ఇంటర్నిప్, ఆడిట్ అసిస్టెన్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, మిషన్ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ టెలీకాలర్, కస్టమర్ సేల్స్, సెక్యూరిటీ గార్డ్, సేల్స్ ఆఫీసర్, స్కాన్ కోడ్ అసిస్టెంట్, డెలివరీ బాయ్స్ మొదలగు సుమారు 15000 ఉద్యోగాలను ప్రైవేట్ సంస్థల ద్వారా భర్తీ చేసి రాష్ట్రంలోని వివిధ పట్టణ ప్రాంతాలలో నెలకొని ఉన్న ప్రైవేటు కంపెనీలలో నిరుద్యోగ యువతీ యువకుల ద్వారా ఈ యొక్క ఖాళీలను భర్తీ చేయుటకు కంపెనీ ప్రతినిధులు ముందుకొచ్చారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలని ఓ ప్రకటనలో కోరిన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు

## రామావతారంలో దర్శనమిస్తున్న రామయ్య

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 6 /అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్ర స్వామివారి వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ముక్కోటి ఏకాదశి అధ్యాయనోత్సవాలలో భాగంగా 7వ రోజు స్వామివారు శ్రీరామావతారం (స్వయం భూ)లో ముస్తాబై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామావతార రూపుడైన స్వామివారిని ఆలయ గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి మాడ వీధుల గుండా ఊరేగింపుగా వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, మహిళల కోలాటాల నడుమ తోడ్కొని వచ్చి మిథిలా స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో ఆశీనులు చేశారు. సందర్భంగా వేలాది మంది భక్తులు రామావతారంలో ఉన్న స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, అధికారులు శ్రావణ్ కుమార్, రామకృష్ణ, సాయి బాబా, రవీంద్రనాథ్ తో పాటు దేవస్థానం వేద పండితులు అర్చకులు పాల్గొన్నారు.



### శ్రీరామావతారం..

విశిష్టత... లోకకంఠకులైన రావణ కుంభకర్ణాది రాక్షసులను సంహరించడానికై దశరథుని కుమారుడిగా శ్రీమన్నారాయణుడు ధరించిన అవతారం శ్రీరామావతారం. వ్యక్తిగత సౌఖ్యాల కన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదని అదే శాశ్వతమైనదని భావించి, పరిపూర్ణమైన మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు, మర్యాదా పురుషోత్తముడు, మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. సూర్య గ్రహ బాధలున్నవారు రామావతారాన్ని దర్శించడం వలన ఆ బాధల నుండి విముక్తి పొందుతారని భక్తుల విశ్వాసం.

## గిరిజన దర్బార్ దరఖాస్తులను తప్పక పరిష్కరించండి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 6 /అక్షరం న్యూస్ : సుదూర మారుమూల గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్లో తమ సమస్యల గురించి విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి గిరిజనులకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అధికారిక పనులపై వెళ్లినందున వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల పట్టాలు ఇప్పించుట కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పంట పొలాలలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల అనుమతి కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, మరియు కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు,పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఎస్.ఓ భాస్కరన్, ఏపీఓ పవర్ ఏఈ మునీర్ పాషా, డి టి ఆర్ ఓ ఎఫ్ ర్ లక్ష్మీనారాయణ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన నవ్య, సౌమ్య, విజయకుమార్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 6/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని లక్ష్మాపూర్ గ్రామంలో ఎన్ఆర్ ఈజిఎస్ ద్వారా మంజూరైన ఐదు లక్షల నిధులతో సోమవారం సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రా రంభించారు తమగ్రామానికినిధులను మం జూరు చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మా జీ జెడ్పిటిసి సామెల్ మాజీ మార్కెట్ కమి టీ చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సా యిలు తదితరులు పాల్గొన్నారు

## డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

**రూ.25 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు**

**ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 06(అక్షరం న్యూస్):
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో సోమవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని కొత్తకొండ గ్రామం నుండి అంతక పేట వరకు సెంట్రల్ రోడ్డు ఫండ్ (సి ఆర్ ఎఫ్) నిధుల నుంచి రూ.25 కోట్లతో సింగిల్ లైన్ రోడ్డును డబుల్ రోడ్డు గా మార్చేందుకు కాంగ్రెస్ నాయకులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ మొదలైందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, జక్కుల అనిల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కుటుంభాలని పరామర్శించిన ఎమ్మెల్యే



చొప్పదండి/ కరీంనగర్, జనవరి 06( అక్షరం న్యూస్ )
చొప్పదండి పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు వున్నారు.

## కార్యకర్తలకు 10 లక్షల రూపాయల ప్రమాద భీమా పత్రాలు అందచేత

**అందచేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి /కరీంనగర్, జనవరి 06 (అక్షరం న్యూస్ )
చొప్పదండి మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కష్టపడిన కార్యకర్తలకు భరోసా కల్పించే క్రమంలో 300 మందికి పైగా కార్యకర్తలకు 10 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిన భీమా పత్రాలను వారికి అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గుర్రం భూమా రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,పలువురు ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు కాంగ్రెస్ సర్కార్ ద్రోహం

- **రైతు భరోసా కుదింపు.. రైతులను మోసం చేయడమే**
- **డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందించిన బి ఆర్ ఎస్ నాయకులు**



హనుమకొండ/ భీమదేవ రపల్లి/ జనవరి 06(అక్షరం న్యూస్):
రైతులకు కాంగ్రెస్ సర్కార్ ద్రోహం చేస్తుందని మాజీ జెడ్పిటిసి వంగ రవి ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి పిలుపు మేరకు భీమదేవరపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు సోమవారం రైతు భరోసా కుదింపు పై డిప్యూటీ తహసిల్దార్ సూర్య కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి వంగ రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.15 వేలు ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచిన తర్వాత ఎకరాకు రూ.12 వేలు ఇస్తానని చెప్పడం రైతులను వంచించడమే అని మండిపడ్డారు. రైతులకు హామీ ఇచ్చిన ప్రకారం ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అడ్డగోలు అబద్ధాలు చెప్పి మోసం చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని కాంగ్రెస్, రైతు డిక్లరేషన్ కు ఏడాది గడిచిందని ఎద్దేవా చేశారు. రోజులు గడుస్తున్న కొద్ది కాంగ్రెస్ అసలు రంగు బయటపడుతుందని ఆరోపించారు. రైతులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం నుంచి వైదొలగాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండ్ర రాజనా చారి, కండె సుధాకర్, దార్న శ్రీనివాస్, తాళ్ల జయంత్, శనిగరం సదానందం, గుడికందుల రాజు, అప్పని బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో అధికారంలోకివచ్చింది. డా. పగడాల కాళీ ప్రసాద్




హన్మకొండ జిల్లా /హంటర్ రోడ్డు /అక్షరం న్యూస్ :
కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుంది బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు హన్మకొండ హంటర్ రోడ్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బిజెపి ఓబిసి మోర్చా పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్నా బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విధంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీని అమలు చేయాలని కోరారు. అలాగే ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల బడ్జెట్ బీసీలకు కేటాయిస్తామన్న హామీ సైతం అమలు కాలేదు అన్నారు. గత సంవత్సరం 20 వేల కోట్లు మరియు ఈ సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సమావేశంలో ప్రకటించాలని కానీ ప్రసాద్ రావు డిమాండ్ చేశాడు. పైన తెలిపిన రెండు వాగ్దానాలు అమలు పరచకుంటే బిజెపి ఓబీసీ మోర్చా గ్రామ స్థాయి నుండి ఉద్యమం చేపట్టి బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం జరుపుతామని తెలియజేశాడు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పూర్ణాచారి , ఎర్ర గొల్ల శ్రీనివాస్ యాదవ్,అనిల్,సురేష్, వెంకటేశ్వర్లు,రాజు,సులోచన, సువర్ణ, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు అండగా "ఎక్స్ట్రా మైల్"




"సబల" పేరుతో మహిళల కు కుట్టు మెషీన్ లు, మరియు అర్హులైన స్థానిక విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ.

హైద్రాబాద్/ జనవరి 6/ అక్షరం న్యూస్ : సొంత లాభం కొంత మానుకో పొరుగు వారికి సేవకై పాటు పడవోయి అనే నానుడిని నిజం చేస్తుంది హైదరాబాద్ కి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ "ఎక్స్ట్రా మైల్" .నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి అందించాలని లక్ష్యంతో హైదరాబాదులోని మల్లాపూర్ పారిశ్రామిక వాడలో సూర్య నగర్ కాలనీ నందు నిరుపేద మహిళలకు "సబల" పేరుతో టైలరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి వాళ్లకి ఉచితంగా టైలరింగ్ నేర్పించటమే కాక శిక్షణ పూర్తి అయిన తరువాత వారికి కుట్టు మిషన్లు కూడా ఉచితంగా అందజేస్తూ వారి జీవనోపాధికి బాసటగా నిలుస్తున్నారు. ఈరోజు 6వ బ్యాచ్ లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మెషీన్లు అందించటం జరిగింది. మల్లాపూర్ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో ఉన్న 36 మంది మహిళలు ఈ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పొంది ఉచితంగా కుట్టు మిషన్ లను తీసుకోవడం జరిగింది. ఇక్కడ మరో విశేషం అంటే ఈ టైలరింగ్ సెంటర్ లో టైలరింగ్ నేర్చుకున్న వాళ్ళే శిక్షకులుగా మారి కొత్తగా వచ్చే వాళ్ళకి నేర్పించడం అనేది గమనార్హం. ఈ సందర్భంగా ఎక్స్ట్రా మైల్ ఫౌండర్ శ్రీ జయ నాగమోహన్ మాట్లాడుతూ అమెరికాలోని హోప్ ఫర్ హ్యూమానిటీ ట్రస్ట్ వారి మరియు స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో, జనహిత ట్రస్ట్ వారి చేయూత తో సబల ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి కుట్టు మిషన్ అందజేస్తున్నామని ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే స్థానికంగా క్రీడలలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు 40 వేల రూపాయల విలువైన స్పోర్ట్స్ కిట్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హోప్ ఫర్ హ్యూమానిటీ అమెరికా ప్రతినిధి శ్రీ కోటేశ్వరరావు జన ప్రగతి సేవా ట్రస్ట్ శరత్ చంద్ర జెడి ఫౌండేషన్ స్టేట్ కన్వీనర్ మురళీమోహన్ కుమార్ తోపాటు ఈ టైలరింగ్ సెంటర్ నిర్వాహకులు సరితా, నరేంద్ర దంపతులు మరియు ఈ 6 వ బ్యాచ్ లో శిక్షణ పొందిన మహిళలు మౌనిక, నర్సిమా,మహేశ్వరి, మాధవి, భూక్య మౌనిక లకు శ్రీ కోటేశ్వరరావు కుట్టు మెషిన్ లు అందజేశారు.

## 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

**పర్యవేక్షించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి /కరీంనగర్,జనవరి 06 (అక్షరం న్యూస్ )
చొప్పదండి పట్టణం లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరితగతిన ఆస్పత్రి పనులని పూర్తిగా పూర్తి చేయాలని అధికారులని కోరారు. ఎమ్మెల్యే వెంట అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు వున్నారు.

## డప్పు కళాకారుల అధ్యక్షుడిగా రాజేందర్ నియామకం



శంకరపట్నం/కరీంనగర్/జనవరి 06/అక్షరం న్యూస్..
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్ర డప్పు కళాకారులకు ఆర్డినేటర్ జిల్లా ఇన్చార్జ్ రామచంద్ర భరత్ జిల్లా డప్పు కళామండలి అధ్యక్షులు ప్రభాకర్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం డప్పు కళాకారుల అధ్యక్షుడిగా చల్లూరి రాజేందర్ ను డప్పు కళాకారులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్ర భరత్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన రాజేందర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పులతో, వేల గొంతుకలతో మహా ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ మహా ప్రదర్శనకు రాష్ట్ర నలుమూలల నుండి మాదిగ సోదరులు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటస్వామి,జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్,తుంగ ఆంజనేయులు,ఆడెపు నరసన్న,కోడూరి మహేష్, కలకోట సమ్మయ్య,యమునూరి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## నిబంధనల పాతర.. "ఇసుక"లారీల "జాతర"..!




అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలు పట్టుకున్న తహసీల్దార్ పి.సుమన్...

పెద్దపల్లి జిల్లా /ముత్తారం /జనవరి 06 (అక్షరం న్యూస్): ముత్తారం మండలం ఖమ్మం పల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని ఇసుక రీచ్ లను పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు సోమవారం రోజున ముత్తారం మండలం తహసిల్దార్ పి .సుమన్ పరిశీలించారు. ఈ పరిశీలన సందర్భంలో అధిక లోడుతో వెళుతున్న (06)ఇసుక లారీలను గుర్తించి పట్టుకున్నట్లు ముత్తారం మండల తహశీల్దార్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన లారీలను ఎగ్లాస్పూర్ గ్రామంలో వేబ్రిడ్జి పై తూకం వేయగా ఒక్కొక్క లారీలో నాలుగు టన్నుల నుంచి ఎనిమిది టన్నుల వరకు అధిక లోడుతో ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా అధిక లోడుతో ఇసుక రవాణా చేస్తున్న (06)లారీలను భద్రత కొరకు ముత్తారం పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీలో తహసిల్దార్ సుమన్ వెంట నాయబ్ తహశీల్దార్ ఏండీ షఫీ, గిర్దావర్ శ్రీధర్ కార్యాలయ సిబ్బంది వున్నారు.

## చకచకా ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం

- రూ.20లక్షల చొప్పున మంజూరు చేసిన ప్రభుత్వం..
- ఆయా గ్రామాల్లో ఊపందుకున్న పనులు



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 06 అక్షరం న్యూస్

ఝరాసంగం మండ లంలోని పలు గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్ర భవనాల నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. అందరికీ వైద్యం అందుబాటు లోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గతంలో మండలంలోని పలు గ్రామాలకు ఆరోగ్య ఉపకేంద్రాలను మంజూరు చేశారు. కానీ ఎన్నో ఏళ్లుగా సొంత భవనం లేక అరకొర వసతులతో ఉన్న ప్రభుత్వ, ప్రై వేట్ భవనాలల్లోనే వీటిని నెట్టుకొస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయా గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలను నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కుప్పానగర్, కంబాలపల్లి, తుమ్మనపల్లి, ఝ రాసంగంలో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.20 లక్షల చొప్పున మంజూరు కాగా ఝరాసంగంలో పనులు ఇంకా ప్రారంభం కాలేదు. కాగా కుప్పానగర్, కంబాలపల్లిలో పనులు గోడల ప్లాస్టర్ వరకు చేరుకోగా తుమ్మన్పల్లిలో భవనానికి ఇటీవల స్లాబ్ వేశారు. వీటి నిర్మాణం పూర్తయితే సంబంధిత సిబ్బంది, రోగులకు ఎంతో మేలు కలుగనున్నది.


## గ్రామస్తులను, రైతులను భయాందోళనలకు గురి చేస్తూన్న టొరెంట్ గ్యాస్ యజమాన్యం..



సంగారెడ్డి / జహీరాబాద్ / కోహీర్ / జనవరి 06 / అక్షరం న్యూస్ : -

కోహీర్ మండలంలోని మద్రి గ్రామంలో టోరెంట్ గ్యాస్ మద్రి గ్రామం ఊరు మధ్యలో నుండి గ్యాస్ పైప్ లైన్ పక్కనే ఉన్న పంట పొలాల మధ్యలో టొరెంట్ గ్యాస్ ప్లాంట్ ఏర్పాటులు ముమ్మరంగా జరగడంతో స్థానికంగా ఉన్న మద్రి గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల ఉన్న రైతులు గత ఐదు సంవత్సరాల నుండి టొరెంట్ గ్యాస్ పొలాల మధ్యలో ఊరు మధ్యలో నుండి వెయ్యవద్దని గ్రామస్తులు ఐదు సంవత్సరాల నుండి అడ్డుకుంటూ వస్తుండగా నిన్న మద్రి గ్రామంలో టొరెంట్ గ్యాస్ యజమాన్యం మరియు పోలీసులు వచ్చి బలవంతంగా గ్రామస్తులకు భయపెట్టి గ్రామంలో ఉన్న గ్రామస్తులు మరియు రైతులను భయాందోళనలకు గురి చేస్తూ టొరెంట్ గ్యాస్ వేసే ప్రయత్నం జరుగుతా ఉంది దీనిని గ్రామస్తులు రైతులు ఏకతాటిపై ఉండి తమ గ్రామం మధ్యలో నుండి గ్యాస్ కలెక్షన్ తీసుకువెళ్లకూడదని మరియు పొలాల మధ్యలో ప్లాంట్ ఏర్పాటు చేయకూడదని పట్టు పట్టడంతో రైతులు గ్రామస్తులు ఆందోళనలు చేయడంతో టోరెంట్ గ్యాస్ యాజమాన్యం పోలీస్ డిపార్ట్మెంట్ అక్కడి నుంచి వెళ్లిపోవడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 06 / అక్షరం న్యూస్

జహీరాబాద్ మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదల అయిన 82000 .00(ఎనభై రెండు వేయిలు) విలువ గల చెక్కులను శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పిఎసిఎస్ చైర్మన్ మచెందర్ గార్లతో కలిసి అందజేయడం జరిగింది. ఖాసీం పూర్ గ్రామానికి చెందిన నర్సింహా రెడ్డి 60,000 /-హుగ్గెల్లి గ్రామానికి చెందిన ఈరన్న 22,000/- ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి మరియు మండల పార్టీ అధ్యక్షులు ,నాయకులకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ మాజీ ఎంపీటీసీ రాములు, మల్చేల్మా గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆనందం,పిజి శంకర్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# పీకల్లోతు కష్టాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు..!

- పనికి తగ్గ వేతనం కరువు
- ప్రతి ప్రభుత్వ పనుల్లో వీళ్ళే కీలకం
- ఇచ్చే తక్కువ జీతాలకైనా ఎదురుచూడాల్సిందేనా..?
- సంక్రాంతి వరకైనా వేతనాలు అందేనా..?

సంగారెడ్డి / జహీరాబాద్/ ఝరాసంగం / జనవరి 06 /అక్షరం న్యూస్ : -

పని చేయించి ప్రభుత్వానికి ఎంతో పేరు తీసుకువచ్చిన వీళ్లను మాత్రం ప్రభుత్వం మరుస్తోంది. ఎంతో కష్టపడుతున్న పనికి తగ్గ వేతనాలు మాత్రం అందించడం లేదు. చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల బాధలు అంతా ఇంతా కాదు. ముందుకు వెళితే నుయ్యి, వెనక్కి వెళ్తే గొయ్యి అన్నట్టుగా కక్కలేక మింగలేక ఎంతో మంది విధులు నిర్వహిస్తున్నారు. ఇచ్చే అ చిన్న జీతమైనా ప్రభుత్వాలు సమయానికి బందించకపోవడంతో, కుటుంబాలను పోషించలేక ఎంతో మంది ఫీల్డ్ అసిస్టెంట్లు అప్పుల పాలవుతున్నారు.. అలాంటి ఫీల్డ్ అసిస్టెంట్ల కష్టాలపై నవ తెలంగాణ స్పెషల్ ఫోకస్..



### పూర్తి వివరాల్లోకి వెళ్తే

తెలంగాణ వ్యాప్తంగా 7600 మంది ఉద్దేశంతో సర్కార్ : ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు. ఇందులో సంగారెడ్డి జిల్లాలో 640, జహీరాబాద్ తాలూకా 85,ఝరాసంగం మండలంలో 24, మంది అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. అలాంటి వీరు ఉదయం లేచినప్పటి నుంచి సాయంత్రం దాకా ఏదో ఒక ప్రభుత్వ పనిలో నిమగ్నమై పనిచేస్తూనే ఉంటారు. అంతేకాదు కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ప్రతి సర్వేలో ఫీల్డ్ అసిస్టెంట్లను భాగం చేస్తూ పనిచేయిస్తూనే ఉంది. ఓవైపు ఉపాధి హామీ పని నడిపిస్తూనే, మరోవైపు ఈ పనులు చేస్తూ గ్రామాల్లో ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాల విషయంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. చాలీచాలని జీతాలతో బ్రతుకు వెళ్లదిస్తున్న వారికి ఇచ్చే జీతాలు అయినా సరైన సమయానికి ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందుల పాలవుతున్నారు.

-పనులు ఎక్కువ వేతనం తక్కువ.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథరంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు పనులు కల్పిస్తూ ప్రభుత్వానికి ఎంతో బాసటగా ఉంటున్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు, స్మశానవాటికలు, మరుగుదొడ్లు, రైతు వేచడలు, క్రీడా ప్రాంగణాలు, సీసీ రోడ్లు, సర్సరీలు, పండ్ల తోటలు, పశు వుల పాకలు, కూరగాయల తోటలు, బావుల తవ్వకాలు, కల్లాల నిర్మాణాల్లో ఇలా ఎన్నో పనులలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో వీళ్ళు చేసిన కష్టానికి ఎన్నోసార్లు జాతీయస్థాయిలో ఆవార్డులు రూడా వచ్చాయి. ఈ విధంగా ప్రభుత్వానిరి బాసటగా ఉండే ఫీల్డ్ అసిస్టెంట్ల కష్టాన్ని వాడుకొని వాళ్లకి ఇచ్చే బెనిఫిట్స్ ఇవ్వకుండా ప్రభుత్వాలు తాత్సారం వహిస్తున్నాయి. వారి డిమాండ్లను నెరవేర్చకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.

డిమాండ్స్:

1. 18 ఏళ్లుగా పనిచేస్తున్న పేస్కేల్ లేదు
2. హెల్త్ కార్డులు అందించాలి.
3. ఉద్యోగ భద్రత కల్పించాలి
4. 4779 పని దినాల సర్క్యటర్ రద్దుపరిచి లిస్టు 3 ద్వారా ఉద్యోగాలు కోల్పోయిన వారిని విధుల్లోకి తీసుకోవాలి.
5. చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానాల్లో వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.
6. కొత్త గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి.

ఉదయం లేవగానే పలుగు, పారా, నెత్తిన పెట్టుకొని గ్రామస్తులంతా ఉపాధి హామీ పనికి వెళుతూ ఉంటారు. అలాంటి ఈ పథకం ద్వారా పేదలకు చేయూతను అందించాలనే ఉపాధి హామీ పనిని చాలా అట్టహాసంగా నిర్వహిస్తోంది. దీనికోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. అలాంటి ఉపాధి హామీ పనిని ఎల్లవేళలా పర్యవేక్షిస్తూ, సక్రమంగా నడిపిస్తూ ప్రజలతో మమేకమై ఉంటారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది

- చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ విస్కృత స్థాయి సమావేశం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దీమా
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన
- కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం



చొప్పదండి /కరీంనగర్,జనవరి 06 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులతో కలసి బైక్ ర్యాలీ నిర్వహించి,స్థానిక ఎస్సారార్ ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నాయకులంరూ కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.గత పది ఏళ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై కక్ష పూరితంగా వ్యవహారించారున్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని, అదేవిదంగా నాయకులు, కార్తకర్తలు కూడా అందుకు కృషి చేయాలని అన్నారు.

గతం లో గెలిచిన వేరే పార్టీ ఎమ్మెల్యే లు ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్ లు అమ్ముకున్న చరిత్ర వారిదని ఎమ్మెల్యే అన్నారు. తను ఒక్క రూపాయి తీసుకోకుండా మార్కెట్ చైర్మన్ పదవులు నాయకులకు, కార్యకర్తలకు ఇచ్చానని అన్నారు.తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో పది సంవత్సరాలు తప్పకుండా అధికారం లో ఉంటుందన్నారు. గత ప్రభుత్వం గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం పై ఏడు లక్షల కోట్ల అప్పు భారం వేసిందని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ సాధిస్తుందని, వందకు వంద శాతం సీట్లు సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గత సంవత్సరములో వ్యవసాయం కొరకు ఓటీ ల నిర్మాణం చేపడుతున్నామని, బాహుబలి పంపు హౌజ్ గా చెప్పుకునే గాయత్రి పంపు హౌజ్ పక్కకే వున్నా కూడా గుమ్లాపూర్, ఇతర గ్రామాలకు నీళ్ల సరఫరా చేయకుండా సిద్దిపేట, గజ్వేల్ లాంటి దూర ప్రాంతాలకు నీటిని తరలించుకు పోయారని అన్నారు. ఇప్పుడు తను లక్ష్మి పూర్ కాలువ నుండి గుమ్లాపూర్, కాట్నపెల్లి గ్రామాలకి నీళ్ల ఇచ్చేందుకు కాలువలు తవ్విస్తున్నామన్నారు. చొప్పదండి పట్టణం లో పెండింగ్ లో వున్న వంద పడకల ఆస్పత్రిని త్వరితగతిన పూర్తి చేస్తున్నామని, చొప్పదండి పట్టణం లోని కుడి చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చేందుకు తప్పకుండ కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వం లోని ఎమ్మెల్యే లు ఎస్సై, సీఐ, ఎంపీడీఓ, ఇతర అధికారుల బదిలీలలో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నారని, కానీ నేడు ఎటువంటి ముడుపులు గానీ ఒక్క రూపాయి గాని తీసుకోకుండా సమర్థులైన అధికారులైన అధికారులని నియమిస్తున్నాము అని అన్నారు.

### చదువుకున్న వాళ్ళు రాజకీయాల్లోకి రావాలని ఎమ్మెల్యే యువతకి హితవు పలికారు.

ఈ సమావేశం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని కలిపి వంద పదవులు లభిస్తాయని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి, సమిష్టి నాయకత్వం తో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తాము అని అన్నారు. రైతు భరోసా, రైతు రుణ మాఫీ చేశామని ప్రజలకు తెలియచేస్తు ప్రజల్లోకి వెళ్ళండని అన్నారు. చొప్పదండి మండలం లోని 14 ఎంపీటీసీ లు, 16 సర్పంచ్ స్థానాలు, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలన్నింటిలో, అలాగే చొప్పదండి పట్టణ మున్సిపాలిటీల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కౌన్సిలర్ లుగా, చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తాము అని అన్నారు. చిట్యాలపల్లి నుండి గుమ్లాపూర్ వెళ్లేందుకు 4 కోట్ల 50 లక్షలతో నేరుగా వెళ్లేందుకు రోడ్డును నిర్మిస్తాము అని అన్నారు.

ఈ కార్యక్రమం లో మార్కెట్టీ కమిటీ చైర్మన్సీ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గుర్రం భూమారెడ్డి, వల్లాల కృష్ణహరి, నాయకులు పురం రాజేశం, ముద్దసాని రంగన్న,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయ గౌడ్డం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,సంబోజి సునీల్, గుర్రం రమేష్ కల్యాణపు శ్రీనివాస్,పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**22 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు**

**పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి/ కరీంనగర్, జనవరి 06( అక్షరం న్యూస్ )

చొప్పదండి మండల కేంద్రంలో సోమవారం రోజున 22 మంది లబ్దిదారులకు 22,02,552 రూపాయలు (ఇరవై రెండు లక్షల రెండు వేల ఐదు వందల యాభై రెండు రూపాయల) విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, గుర్రం భూమా రెడ్డి,ముద్దం తిరుపతి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609